www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -96 మంగళవారం 21జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఉద్రిక్తంగా పార్లమెంట్ మార్చ్



## యువతపై లాఠీచార్జీ, టియర్‌గ్యాస్, వాటర్‌కెనాన్స్ ప్రయోగం

- ఇంటర్నెట్, మొబైల్ నెట్‌వర్క్ నిలిపివేత
- లాఠీదెబ్బలు తింటూనే పార్లమెంట్ సమీపంలోకి
- దూసుకెళ్లిన ఆందోళన కారులు ఉలిక్కిపడిన కేంద్రం
- సీజేపీ నేతలతో కేంద్రమంత్రుల చర్చలు
- అమిత్‌షాతో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భేటీ
- వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తరలివచ్చిన విద్యార్థులు
- జాతీయ జెండాలు, అంబేద్కర్, భగత్ సింగ్,
- మహాత్మాగాంధీ చిత్ర పటాలతో యువత
- ఆస్పత్రిలో సోనమ్ వాంగ్ చుక్ దీక్ష కొనసాగింపు
- అబిజీత్ దీప్కే, ఎస్ఎఫ్ఐ నేతలు ఆదర్శ్,

**న్యూఢిల్లీ,జులై 20, (ప్రజావినికిడి):**
దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్-యూజీ పరీక్షల అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సీజేపీ మద్దతు దారులు బారికేడ్లను తోసుకొని పార్లమెంట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నిం చారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి మిగతా 2లో.



# విక్రమ్ విజయవంతం.. యువకుల నైపుణ్యం

## పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగాలి

దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది

పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జులై 20, (ప్రజావినికిడి):**
పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. మిగతా 2లో.

# కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా నాయకుల భేటీ

- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్
- ఢిల్లీలో 'చలో సంసద్' ర్యాలీ... నిరసనకారులపై లాఠీఛార్జ్
- సమస్యను అంతర్గతంగా చర్చిస్తానని నడ్డా హామీ
- డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,జులై 20, (ప్రజావినికిడి):**
నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు.సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల మిగతా 2లో.



# త్రిపుర డీజీపీ ఆత్మహత్య..

- పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోని తన కార్యాలయంలోనే ఘటన
- తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు ప్రాథమిక నిర్ధారణ
- ఘటనా స్థలాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి మాణిక్ సాహా



**అగర్తలా,జులై 20, (ప్రజావినికిడి):**
త్రిపుర రాష్ట్ర పోలీసు శాఖలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ), 1994 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అనురాగ్ సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. అగర్తలలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లోనే ఆయన తుపాకితో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. మిగతా 2లో.


# విద్యార్థులపై దాడి అప్రజాస్వామికం

- స్పందించిన రాహుల్ గాంధీ
- పరీక్షల్లో అక్రమాలపై ఢిల్లీలో విద్యార్థుల భారీ నిరసన
- పార్లమెంట్ వైపు వెళుతున్న ఆందోళనకారులపై పోలీసుల లాఠీచార్జ్
- రాహుల్ గాంధీ తీవ్ర విమర్శ
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని నిరసనకారుల డిమాండ్



# అల్పాదాయవర్గాలకోసం ఎల్ఐజీ గృహ సముదాయాలు

- హౌసింగ్‌బోర్డ్ నేతృత్వంలో నిర్మాణం
- ఇంటిధర రూ.11 లక్షలు, ప్రభుత్వ స
- బ్సిడీ రూ.5 లక్షలు, లబ్దిదారుని వాటా రూ.6 లక్షలు
- దరఖాస్తు రుసుం రూ.100, ఈఎమ్‌డీ రూ.10వేలు కట్టాలి
- నేటి నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తుల స్వీకరణ
- మీసేవ, వాట్సాప్, వెబ్‌సైట్ల ద్వారా రిజిస్ట్రేషన్లు
- ఏ నియోజకవర్గంవారు అక్కడే అప్లికేషన్లు పెట్టుకోవాలి
- తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో 18 టవర్లతో 7,680 ఇండ్లు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇండ్ల మంజూరులో రిజర్వేషన్లు
- ఏడాదిలో నిర్మాణాలు పూర్తి
- 'క్యూర్' పరిధిలో ఇండ్ల నిర్మాణాలు ప్రకటించిన మంత్రులు



# పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

- వర్షాభావంలోనూ పంటరకు ధోకా లేదు
- పామాయిల్ ధరల పెంపునకు కృషి చేస్తున్నాం
- అంజనాపురంలో గోద్రెజ్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- మంత్రి తుమ్మలతో కలసి ప్రారంభించిన భట్టి



**ఖమ్మం,జులై 20, (ప్రజావినికిడి):**
పామాయిల్ ధర పెంపునకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందని.. వివిధ కారణాలతో సీఎం రాలేకపోయారని చెప్పుకొచ్చారు. మిగతా 2లో.

# తెలంగాణలో కొత్త మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వలేదు

- రాజ్యసభలో ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ రాతపూర్వక సమాధానం
- హైదరాబాద్ మెట్రో ఫేజ్-1కు రూ.1,204 కోట్లు ఇచ్చామని వెల్లడి
- ఏపీలో ఎలాంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని స్పష్టీకరణ

**న్యూఢిల్లీజులై 20, (ప్రజావినికిడి):**
తెలంగాణలో కొత్తగా ఎటువంటి మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేయలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సోమవారం రాజ్యసభలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈ విషయాన్ని వెల్లడించారు. బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వక సమాధానం ఇచ్చారు. మిగతా 2లో.



# సంక్షోభంలో సేద్యం

- కాళేశ్వరం నీళ్లు సముద్రం పాలు -కన్నెపల్లి మోటార్లను ఆన్ చేయని సీఎం రేవంత్‌రెడ్డి
- రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా సిద్ధం : కేటీఆర్
- బీఆర్ఎస్‌లో చేరిన (బాన్సువాడ ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్



# విక్రమ్ విజయవంతం.. యువకుల నైపుణ్యం

**మొదటిపేజీ తరువాయి**

స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్-1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ పౌరుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దుల్లేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతు న్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు.. ఈ రెండు చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ మెరుగ్గా ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ తెలిపారు. గందరగోళ పరిస్థితులకు తావులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరగాలని ఆకాంక్షించారు.

# ఉద్రిక్తంగా పార్లమెంట్ మార్చ్

**మొదటిపేజీ తరువాయి**

ఆందోళనకారులను చెదరగొట్టారు. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలు, మద్దతుదారులు జంతర్ మంతర్ వద్దకు భారీగా చేరుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు కూడా హాజరయ్యారు. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా దళాలు పెద్దఎత్తున మోహరించాయి. దీంతో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రైసినా రోడ్డు మార్గంలో ఈ ఘటన జరిగింది. పార్లమెంట్‌కు సుమారు 200 మీటర్ల దూరంలో ఆందోళనకారుల్ని పోలీసులు అడ్డుకున్నారు. జంతర్ మంతర్ నుంచి సీజేపీ.. పార్లమెంట్ మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వద్ద ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. సీజేపీ కార్యకర్తలను చెదరగొట్టే ఉద్దేశంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. సన్‌సద్ మార్గ్ రోడ్డులో వస్తున్న ఆందోళనకారుల్ని కూడా పోలీసులు అడ్డుకున్నారు. సన్‌సద్ మార్గ్ పోలీసు స్టేషన్ వద్ద బారికేడ్లు పెట్టి నిరసనకారుల్ని ముందుకు కదలకుండా చేశారు. అయినా తోసుకుని రావడంతో భద్రతా బలగాలు లాఠీఛార్జ్ చేశాయి. ఆ ఘర్షణలో కొందరు ఆందోళనకారులు గాయపడ్డారు. సైట్ వద్దే వారికి ప్రథమ చికిత్స అందించారు. వికాస్ మార్గ్‌లోని ఐటీవో వద్ద కూడా నిరసనకారులను బ్లాక్ చేశారు. ఐటీవో, సెంట్రల్ ఢిల్లీ రూట్లో ఇది కీలకమైన ప్రదేశం. పార్లమెంట్, జంతర్ మంతర్ ఈ మార్గంలోనే ఉన్నాయి. పార్లమెంట్ స్ట్రీట్ వద్ద వేల సంఖ్యలో సీజేపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారిపై లాఠీఛార్జ్ జరిగినట్లు తెలుస్తోంది. బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. పోలీసులకు, సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. సుమారు 15 మంది ఆందోళనకారు లను అదుపులోకి తీసుకున్నారు. ర్యాలీ ప్రారంభమైన వెంటనే నిరసనకారులను భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. ఈ సందర్భంగా భద్రతా సిబ్బంది, సీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా దళాలు లాఠీఛార్జ్ చేశాయి. పలువురిని అరెస్టు చేశారు. మరోవైపు, ఇప్పటికే పార్లమెంట్‌కు వెళ్లే అన్ని మార్గాలను అధికారులు మూసివేశారు. జంతర్ మంతర్‌తో పాటు పటేల్ చౌక్, పార్లమెంట్ స్ట్రీట్, రైల్ భవన్ ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఐదు మెట్రో స్టేషన్లను కూడా మూసివేశారు. అలాగే సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున తలపెట్టిన ఈ మార్చ్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఎక్కడికక్కడ విద్యార్థులను అడ్డుకొనేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినప్పటికీ.. భారీ సంఖ్యలో నిరసనకారులు బారికేడ్లను దాటుకొని పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. దాంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. భాష్పవాయువు గోళాలను ప్రయోగించారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పలువురు పోలీసులకు గాయాలైనట్లు సమాచారం.

# అల్పాదాయవర్గాలకోసం ఎల్‌ఐజీ గృహ సముదాయాలు

**హైదరాబాద్‌జులై 20, (ప్రజావినికిడి):**

హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుకు లోపలి ప్రాంతంలోని 'క్యూర్' పరిధిలో తెలంగాణ హౌసింగ్ బోర్డ్ నేతృత్వంలో అల్పాదాయ వర్గాల కోసం ఎల్‌ఐజీ గృహ సముదాయాలు నిర్మాణం చేస్తున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో ప్రయోగాత్మకంగా నియోజకవర్గానికి 480 చొప్పున మొత్తం 7,680 ఇందిరమ్మ ఇండ్లను బహుళ అంతస్తుల్లో (టవర్లు) నిర్మించి ఇస్తారు. వీటిలో ఆసక్తి వ్యక్తీకరణను చూసాక, త్వరలో మరో 8 నియోజకవర్గాల్లో కూడా ఈ పథకం అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం నాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సహచర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులతో కలిసి క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమ ప్రకటన చేసి బ్రోచర్, మీసేవ, వాట్సాప్ దరఖాస్తులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అల్పాదాయవర్గాల వారికి ఎక్కడి వారికి అక్కడే గృహ వసతి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల స్కీంలో లబ్దిదారులకు ఇంటి స్థలం ఉచితంగా ఇస్తామన్నారు. ఇంటి నిర్మాణ వ్యయం మొత్తం రూ.11 లక్షలు కాగా, దానిలో రూ.5లక్షలు ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందనీ, మిగిలిన రూ.6 లక్షల్ని నాలుగు వాయిదాల్లో లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరును ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సహేతుకంగా వివరించిన నల్గొండ జిల్లా నకిరేకల్ గ్రామానికి చెందని కొండా నాగరాజుకు మంత్రులు రూ.లక్ష నగదు బహుమతిని అందజేసి, సత్కరించారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు అద్దంకి దయాకర్, శాసనసభ్యులు దానం నాగేందర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేష్ , ప్రకాష్ గౌడ్, శ్రీగణేష్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహినుద్దీన్, జుల్ఫికర్ అలీ, జాఫర్ హుస్సేన్, ముబీన్, హౌసింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ గౌతమ్, కలెక్టర్ ప్రియాంక ఆల తదితరులు పాల్గొన్నారు.

**ఎల్‌ఐజీ వివరాలిలా**

జులై 21 నుంచి ఆగస్టు 10 వరకు మీసేవా కేంద్రాలు, వాట్సాప్ (ఫోన్ నెంబర్ 8096958096), వెబ్‌సైట్ ఎవవవంవఝ్.వశ్రీఖఅస్త్రుఖు.స్రశీజ.అఅ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుం రూ.100, ఈఎమ్‌డీ/టోకెన్ అడ్వాన్స్‌గా రూ.10వేలు చెల్లించాలి. ఇల్లు కేటాయింపబడితే లబ్దిదారుడు చెల్లించాల్సిన రూ.6 లక్షల్లో ఈఎమ్‌డీ రూ.10వేలు మినహాయిస్తారు. మిగిలిన రూ.5,90,000 నాలుగు వాయిదాల్లో చెల్లించాలి. ఇల్లు కేటాయించబడకపోతే రూ.10వేలు తిరిగి లబ్దిదారులకు వాపస్ ఇస్తారు. దరఖాస్తు సమయంలోనే ఇన్‌కం, కులం, రెసిడెన్స్ వంటి సర్టిఫికెట్లు సమర్పించక్కర్లేదు. ఇల్లు కేటాయింపు జరిగితే అప్పుడు ఇవ్వాల్సి ఉంటుంది. పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే ఇండ్ల నిర్మాణాలు చేపడతారు. ఫ్లాట్ విస్తీర్ణం 528 చదరపు అడుగులు. అన్‌డివైడెడ్ స్థలాన్ని మహిళల పేరుతో రిజిస్ట్రేషన్ చేస్తారు.

పదేండ్ల నుంచి అదే ప్రాంతంలో నివసిస్తున్నట్టు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలి. ఇంటి కేటాయింపు జరిగాక పదేండ్ల వరకు అమ్ముకొనే హక్కు ఉండదు. ఇతర ఆర్థిక అవసరాల కోసం ఇంటి కాగితాలు బ్యాంకుల్లో, ఇతర ఆర్థిక సంస్థల్లో తనఖా పెటుకోవచ్చు.

ఇండ్ల మంజూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ ఉంటుంది. లబ్దిదారుని కుటుంబ వార్షిక ఆదాయం రూ. 6 లక్షల లోపు ఉండాలి. దరఖాస్తుదారుని పేరిట క్యూర్ పరిధిలో స్థలం గానీ, స్వంత ఇల్లుకానీ ఉండకూడదు. ఒక కుటుంబం నుంచి ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరిస్తారు. ఎక్కువ దరఖాస్తులు వస్తే బహిరంగ లాటరీ ద్వారా ఇళ్లు మంజూరు చేస్తారు. ఎల్‌ఐజీలో ప్రతిపాదించిన 525 చదరపు అడుగుల ఫ్లాట్ లో ఒక బెడ్ రూమ్, హాల్, కిచెన్, వాష్ ఏరియా, బాత్‌రూం ఉంటాయి. తూర్పు, పడమర ముఖాల్లో ఇండ్ల నిర్మాణం ఉంటుంది.

**ఇండ్ల నిర్మాణాలు చేపట్టే నియోజకవర్గాలు**

**అసెంబ్లీ నియోజకవర్గం ఇండ్ల నిర్మాణ ప్రాంతం**

1. రాజేంద్రనగర్ మైలార్‌దేవ్‌పల్లి
2. మహేశ్వరం జల్‌పల్లి
3. శేరిలింగంపల్లి రాయదుర్గం
4. ఇబ్రహీంపట్నం తట్టిఅన్నారం, బండ్లగూడ
5. మల్కాజిగిరి కౌకూర్
6. నాంపల్లి రెడ్‌హిల్స్, నీలోఫర్ ఆస్పత్రి సమీప పోలీస్ క్వార్టర్స్
7. ఖైరతాబాద్ హకీంపేట్ దర్గ, జూబ్లీహిల్స్, ఎమ్మెల్యేకాలనీ
8. కార్వాన్ కుల్సుంపురా పోలీస్ క్వార్టర్స్
9. బహదూర్‌పురా నందిముసలిగూడ
10. అంబర్‌పేట్ సిటీపోలీస్ లైన్స్
11. కూకట్‌పల్లి కేపీహెచ్‌బీకాలనీ
12. మేడ్చల్ పోచారం ఎల్‌ఐజీకాలనీ
13. కుత్బుల్లాపూర్ జులరామారం
14. సనత్‌నగర్ పాటిగడ్డ

సికింద్రాబాద్ కంటోన్మెంట్ మారేడ్‌పల్లిమహేంద్రహిల్స్
మలక్‌పేట్ గడ్డిఅన్నారం ఆర్‌అండ్ బీ క్వార్టర్స్

# సంక్షోభంలో సేద్యం

**హైదరాబాద్ (ప్రజావినికిడి):**

కాళేశ్వరం నీళ్లు సముద్రం పాలవుతుంటే కన్నెపల్లి పంపుహౌస్ మోటార్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ప్రశ్నించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను ఎదుర్కోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీలో ఉంటే ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలో పడుకుందని విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బాన్సువాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఒక 'చిచోరా'అని విమర్శించారు. ఆయనకు రైతులకు నీళ్లివ్వడం తెలియదనీ, ఢిల్లీకి మూటలు పంపడమే తెలుసని అన్నారు. ఎల్‌నినో వస్తుందని శాస్త్రవేత్తలు ఆర్నెల్ల ముందే హెచ్చరించినా ప్రభుత్వం స్పందించలేదని చెప్పారు. ప్రభుత్వం ఇప్పుడు సమావేశాలు పెడితే ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరత, విద్యుత్ సమస్యలు, ధాన్యం కొనుగోలు ఇబ్బందులు, సాగునీటి కొరత వంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా తాము సిద్ధమని ప్రకటించారు. 70 వేల ఉద్యోగాల భర్తీపై తన సవాల్‌ను స్వీకరించే దమ్ము రేవంత్‌రెడ్డికి ఉందా?అని ప్రశ్నించారు. 70 వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు రుజువు చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండాను ఎగరేసి పోచారం శ్రీనివాస్ రెడ్డిని విశ్వసించి గెలిపించారనీ, ఆయన ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోలేకపోయారని అన్నారు. గాచారం బాగాలేకనే పోచారం వేరే దానికి పోయిండన్నారు. రానున్న ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడించడమే బీఆర్ఎస్ కార్యకర్తల లక్ష్యంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా రైతులకు నీళ్లు అందించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని వృథాగా సముద్రంలోకి వదులుతోందని ఆరోపించారు. "ఇక్కడ నీళ్లు లేవంటారు. కానీ అదే నీళ్లు కిందకు వెళ్లి ఆంధ్రప్రదేశ్‌లో మోటార్లు




నడుస్తున్నాయి. వరంగల్‌లో దేవాదుల, ఖమ్మంలో సీతారామ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. అక్కడ నీళ్లు ఉంటే ఇక్కడ ఎందుకు లేవు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రాణాలైనా ఇస్తామనీ, రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా సిద్ధమనీ, పంటలను ఎండబెట్టే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. మోరిల్ శ్రీనివాస్ బీఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, హనుమంత్ షిండే, జీవన్ రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా నాయకుల భేటీ

**మొదటిపేజీ తరువాయి**

పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ 'పార్లమెంట్ ముట్టడి'కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు. సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమంగా ఆరంభమైన కాక్రోచ్ జనతా పార్టీ, ప్రస్తుతం పరీక్షల లీకేజీలు, సాంకేతిక వైఫల్యాలపై నిరంతరాయంగా పోరాడుతోంది. ఈ ఉద్యమానికి మద్దతుగా పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనలు ప్రారంభమైన తర్వాత సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం ఇదే ప్రథమం. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ నాయకత్వం తేల్చిచెప్పింది.

# విద్యార్థులపై దాడి అప్రజాస్వామికం

**న్యూఢిల్లీ,జులై 20,(ప్రజావినికిడి):**

పరీక్షల్లో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా పార్లమెంట్ ముట్టడికి యత్నించిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత అప్రజాస్వామికమని, భారతీయ సంప్రదాయానికి విరుద్ధమని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తరుణంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు ఢిల్లీ వేదికగా నిరసన చేపట్టారు. నీట్ వంటి పోటీ పరీక్షల్లో వరుసగా చోటుచేసుకుంటున్న పేపర్ లీకేజీలు, ఇతర అక్రమాలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో చోటుచేసుకున్న తోపులాటతో ఉద్రిక్తత నెలకొనగా, ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు. "ఢిల్లీ వీధుల్లో నిరసన తెలుపుతున్న వారు నేరస్థులు కాదు, తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులు. వారిపై బలప్రయోగం చేయడం తగదు" అని ఆయన హితవు పలికారు. దేశంలో 152 పేపర్ లీకేజీల వల్ల సుమారు 7.5 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నా, ప్రభుత్వం మాత్రం బాధ్యులను కాపాడటానికే ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

## త్రిపుర డీజీపీ ఆత్మహత్య..

**మొదటిపేజీ తరువాయి**

డీజీపీ అనురాగ్ తన కార్యాలయంలోని బాత్రూంలో తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. హుటాహుటీన ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయన తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే, ఈ అఘాయిత్యానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై త్రిపుర ప్రభుత్వం కానీ, పోలీసు ఉన్నతాధికారులు కానీ ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి మాణిక్ సాహా వెంటనే పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

## తెలంగాణలో కొత్త మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వలేదు

**మొదటిపేజీ తరువాయి**

దేశవ్యాప్తంగా 26 నగరాల్లో 1,159 కిలోమీటర్ల మేర మెట్రో నెట్‌వర్క్ ఉందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో అమలు చేసిందని, ఈ ప్రాజెక్టుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద కేంద్రం రూ.1,204 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇదే క్రమంలో పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎటువంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని, అందువల్ల కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందించలేదని కూడా స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్-2 విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్స్, పాతబస్తీ మరియు శివారు ప్రాంతాలను కలుపుతూ పలు కారిడార్లలో విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలను (డీపీఆర్) కూడా ఇప్పటికే కేంద్రానికి సమర్పించింది. ప్రాజెక్టు వ్యయాన్ని చెరిసగం పంచుకోవడానికి లేదా అవసరమైతే పూర్తి వ్యయాన్ని భరించడానికైనా సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు మెట్రో విస్తరణ అత్యవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కేంద్ర మంత్రులతో పలుమార్లు చర్చలు జరిపారు. అయితే, కేంద్ర ప్రభుత్వం తాజాగా చేసిన ప్రకటనతో కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన తుది అనుమతులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని స్పష్టమవుతోంది.

## పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

**మొదటిపేజీ తరువాయి**



ఈ సందర్భంగా రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి తన శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించిన గోద్రెజ్ సంస్థకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి విశేషంగా కృషిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అభినందనలు చెప్పారు. ఖమ్మం జిల్లా రైతన్నలు అన్ని రకాల పంటలు సాగు చేస్తారని వెల్లడించారు. తాను ఎన్నో రకాల పంటలు సాగు చేశానని ఏ పంటకు రాని దిగుబడి ఆయిల్ పామ్‌కు వచ్చిందని మంత్రి తుమ్మల స్వయంగా తనతో చెప్పారని అన్నారు. చివరకు ప్రకృతి విపత్తులను కూడా ఈ పంట తట్టుకొని నిలబడుతుందని చెప్పుకొచ్చారు. పామాయిల్ సాగు చేసిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వెల్లడించారు. దేశంలో 25 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ అవసరం ఉందని తెలిపారు. దేశంలో కేవలం 12 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ మాత్రమే ఉత్పత్తి అవుతుందని చెప్పుకొచ్చారు. 1992లో ప్రారంభించిన పామాయిల్ సాగు ఇప్పటికి దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపే స్థాయికి వచ్చిందని భట్టి విక్రమార్క వివరించారు. గతంలో పామాయిల్ టన్ను గెల ధర రూ.12000లు ఉంటే.. నేడు టన్ను ధర రూ.23 వేలకు పెరిగిందని వెల్లడించారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం.. ఖమ్మం జిల్లా అన్నదాతలకు ఓ వరమని ఉద్ఘాటించారు. వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదిక కాబోతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక రకాల పరిశ్రమలు ఇక్కడికి రాబోతున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు కృషి జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులంతా ఈ పంట సాగుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్‌తో ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఆయిల్ పామ్ కింద ఇప్పటికే మూడు ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయిందని, మరో ఆరు ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. తెలంగాణ భూములు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని మంత్రి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల నిర్మాణం జరగాలన్నదే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణ భారతదేశ నేతలందరూ ఆయిల్ పామ్ దిగుమతిపై సుంకం తగ్గించాలని కోరుతున్నామని మంత్రి చెప్పారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగుతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు మంత్రి తుమ్మల. తన యాభై సంవత్సరాల వ్యవసాయ అనుభవంలో ఎన్నో పంటలు పండించామని, ఏ పంటకు రాని ఆదాయం దీనికి వస్తుందన్నారు. ఆయిల్ పామ్‌ను ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన నాటి నుంచి తాను కూడా సాగు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు, ఎల్‌నినో ప్రపంచాన్ని కబళించే పరిస్థితి ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. దాని కారణంగా రుతుపవనాలు సరిగా రాలేదని, మానవజాతి చేసిన విధ్వంసం తిరిగి మన పాలిటే మహమ్మారిగా మారిందన్నారు. దక్షిణ భారతదేశంలో ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని, ఉద్యానవన పంటల సాగుతో భూములను చల్లబరచాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 21జులై 2026

# పేరూరులో క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం





**వాజేడు,జులై 20,(ప్రజావినికిడి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరులో జిల్లా వైద్య అలాగే ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరులో క్షయవ్యాధి (టీబీ) నియంత్రణ కార్యక్రమంలో భాగంగా యాక్టివ్ కేస్ ఫైండింగ్ (ఎసిఎఫ్) కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయవ్యాధి లక్షణాలు ఉన్న 25 మంది అనుమానితులను గుర్తించి,వారి నుండి కఫం (స్ఫుటం) నమూనాలను సేకరించి పరీక్షల కోసం పంపించారు. అనంతరం డాక్టర్ భాస్కర్ ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, అతిసార వ్యాధులు వంటి సీజనల్ వ్యాధుల నివారణకు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో జ్వర సర్వేలు నిర్వహించడం, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం, అనుమానిత రోగులను వెంటనే ఆరోగ్య కేంద్రాలకు తరలించి అవసరమైన పరీక్షలు చేయించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ, రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం,బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి ఉచితంగా టీబీ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని అన్నారు. ప్రభుత్వం క్షయవ్యాధి నిర్ధారణ,చికిత్స మందులను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నందున ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ పి. వేణుగోపాలకృష్ణ, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేస్తే పదవులకు కొదవుండదు

## తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రమావత్ సక్రు నాయక్




**హయత్ నగర్,(ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య 3వ,మహాసభ కొత్తగూడెం జిల్లా పారిశ్రామిక పట్టణం పాల్వంచ లో 18-19 తేదీల్లో నిర్వహించారు ఈ మహాసభకు తెలంగాణ 300 మంది ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 300మంది ప్రతినిధులు హజరైనారు ఈ మహాసభకు రంగారెడ్డి జిల్లా నుండి హాజరైన ఐదుగురు ప్రతినిధులు హాజరు కావడం జరిగినది అందులో హయత్ నగర్ కు చెందిన రమావత్ సక్రు నాయక్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నా ఎన్నికకు సహకరించినటువంటి రాష్ట్ర మహాసభ ప్రతినిధులకు రాష్ట్ర అధ్యక్షు కార్యదర్శి రామ్మూర్తి అంజయ్య నాయక్ కి సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యకి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలుకి సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నర్సింహకి విప్లవ అభివందనాలు తెలియజేశారు నాపై నమ్మకం ఉంచి సంఘం బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజనుల సమస్యలపై పోరాటాల నిర్వహిస్తానని అన్నారు.

# ప్రభుత్వ భూములు కాపాడాలి ఆర్డీవోకు వినతి పత్రము

## అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి..

## అక్రమ పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేసిన అధికారులను విధుల నుంచి తొలగించాలి..




**వాజేడు,జులై 21,(ప్రజావినికిడి):** వెంకటాపురం మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా వాటిని కాపాడాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి,ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,సోమవారం ప్రజావాణిలో రెవిన్యూ డివిజన్ అధికారి కె.కృష్ణవేణి గారికి వినతి పత్రము అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.వెంకటాపురం మండలంలో కొందరు గిరిజనేతరులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి దర్జాగా పట్టాలు పాస్ పుస్తకాలు పొందినారని,వాటి పై మండల అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదన్నారు.

ఆ భూమి సంధించిన ఆధారాలు లేకుండానే అప్పటి రెవిన్యూ అధికారులు అక్రమ పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేశారని అన్నారు. 1970 నుండి 2015 వరకు ఆ భూమి ప్రభుత్వ భూమిగా రెవిన్యూ రికార్డులో ఉందని,ఆ తర్వాత ప్రభుత్వ భూములను పట్టా పాస్ పుస్తకాలు ఎలా చేస్తారని మండిపడ్డారు. 1/70 చట్టానికి విరుద్ధంగా అక్రమ పట్టాలు పొందిన వారి పై ఎల్టిఆర్ కేసులు నమోదు చేయాలని అన్నారు. అన్యాక్రాంతమైన భూముల పై ప్రత్యేక కమిటీ నియమించి, సమగ్ర సర్వే నిర్వహించి అక్రమ పట్టా రద్దు చేయాలి కోరారు. గతంలో ప్రభుత్వ భూములకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేసిన అధికారిని విచారణ చేసి వారిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# దుబ్బగూడెం మర్డర్ కేసు నిందితులకు రీమాండ్



**వాజేడు,జులై 21,(ప్రజావినికిడి):** శుక్రవారం రాత్రి వాజేడు మండలం, కృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బగూడెం గ్రామంలో ఒక వ్యక్తి హత్యకు గురైనట్లు శనివారం ఉదయం పేరూరు ఎస్సైకి సమాచారం అందినది, పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ సంఘటన స్థలానికి వెళ్లి విచారించగా దుబ్బగూడం గ్రామానికి చెందిన మడే చలపతి తండ్రి మదనయ్య వయసు 30 సంవత్సరాలు అనే వ్యక్తి తన ఇంటి ముందు వంట చేసుకునే దగ్గర రేకుల షెడ్డులో మంచం పై పడుకున్న వ్యక్తిని తన మొహంపై,మెడ తలపై పదునైన ఆయుధంతో నరికి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసినట్లుగా ఉంది,దీనిపై పేరూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదుకగా , అదే రోజు మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్ట చేయించారు. నేర విచారణలో తెలిసింది సోమవారం, వెంకటాపురం సిఐ,ముత్యం రమేష్ పేరూరు, ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్, నిందితులను మీడియా ముందు ఉంచారు మీడియా కు తెలిపిన వివరాల ప్రకారం మాకు అందిన నమ్మదగిన సమాచారం ప్రకారం మృతుని..తన కుటుంబ సభ్యులే హత్య చేశారని తెలిసినది. ఈ క్రమంలో మృతిని కుటుంబ సభ్యులను వారి ఇంటి వద్ద విచారించగా మృతుని తన తండ్రి, పెద్దక్క మూడవ అక్క ముగ్గురు కలిసి హత్య చేసినట్టుగా వారి నేరాన్ని ఒప్పుకున్నారు, మృతుని హత్య చేయడానికి గల కారణాలు వారు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు చలపతిరావు మద్యానికి బానిసై ఎలాంటి పనులు చేయకుండా కుటుంబ బాధ్యతలు తీసుకోకుండా ప్రతిరోజు మద్యం తాగి వచ్చి ఇంట్లో తల్లిదండ్రులను, తన ఇంట్లో పెళ్లి చేసుకోకుండా ఉన్న అతని పెద్దక్కను వారి ఇంటి ముందున్న మూడవ అక్కను బూతులు తిడుతూ, కొట్టేవాడని ఈ క్రమంలో నాలుగు రోజుల క్రితం మృతుడు తన తల్లిదండ్రులను ఇంట్లో ఉన్న పెద్దక్కను కొట్టగా,మృతుని తల్లి మృతుని పెద్దక్క వారి ఇంటి ముందు ఉన్న మూడవ అక్క ఇంటికి వెళ్ళినారు, మృతుని తండ్రి కృష్ణాపురం గ్రామంలో ఉంటున్న తన రెండవ కూతురి ఇంటికి ఉదయం పూట వెళ్లి రాత్రి తిరిగి వచ్చి ఇంటి దగ్గర పడుకునేవాడు, 16,గురువారం రోజున మృతుడు,తన మూడో ఒక్క ఉదయం పూట మృతుని తల్లి, పెద్దక్క బట్టలు తీసుకోవడానికి ఇంటికి రాగా ఆమెను బూతులు తిట్టి కర్రతో కొట్టే విధముగా చూడగా ఆమె భయపడి వారి ఇంటికి వెళ్లినది అదే రోజు మధ్యాహ్నం అతను తన తండ్రిని బెదిరించి కొట్టి అతని వద్ద నుండి 500 రూపాయలు తీసుకొని వెళ్లి మద్యం సేవించి రాత్రిపూట ఇంటికి వచ్చి ప్రతిరోజు లాగే ఇంటిముందు ఉన్న రేకుల షెడ్డు కింద అన్నం తిని మంచంలో నిద్రిస్తుండగా, రాత్రి 10:30 గంటల సమయంలో మృతిని పెద్దక్క, మూడవ అక్క మృతుని యొక్క బాధలు తప్పాలంటే అతన్ని చంపడం తప్ప వేరే మార్గం లేదని నిర్ణయించుకొని మృతుని పక్కనే రేకుల షెడ్డులో పడుకున్న తన తండ్రికి ఈ విషయం చెప్పగా అతను కూడా తన మనసులో ఇదే ఉందని చెప్పి ముగ్గురు కలిసి మృత్తుని వాళ్ళ ఇంట్లో ఉన్న గొడ్డలి తీసుకొని తల,మొహంపై మెడ భాగం పై ఒకరి తరువాత ఒకరు కోపంతో పలుమార్లు నరికినారని తెలిపి వారి నేరాన్ని అంగీకరించారు. మృతులు నేరానికి ఉపయోగించిన గొడ్డలి గురించి వివరాలు అడగగా వారు ఇంటి నుండి గొడ్డలి తీసుకుని వచ్చి చూపించారు, పంచుల సమక్షంలో మృతులు మృతుని చంపడానికి ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనశీ చేసుకున్నారు, ముగ్గురు నేరస్తులను అదుపులోకి తీసుకొని సోమవారం జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగింది. ఈ హత్య వెనుక ముఖ్య కారణం ఏమంటే మృతుడు ఎలాంటి పనులు చేయకుండా మద్యానికి బానిసై తన కుటుంబ సభ్యులను వేధించడం వల్లే మృతుని కుటుంబ సభ్యులు అతనిపై కోపం పెంచుకొని అతని బాధల నుండి తప్పించుకోవడానికి అతనిని హత్య చేశారు.

# కేశంపేటలో (పీడీఎస్)ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా..

**రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల నుండి 14 క్వింటాళ్ల బియ్యం,బొలెరో వాహనం స్వాధీనం..**



**కేశంపేట,(ప్రజా వినికిడి):** కేశంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వేములనర్వ గ్రామంలో అక్రమంగా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) బియ్యాన్ని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకుని,వారి వద్ద నుంచి 14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం,ఒక బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, ఆదివారం విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు వేములనర్వ గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ 07 ఖస 4326 నంబర్ గల బొలెరో వాహనంలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముదావత్ చౌహాన్ నాయక్ (30),తండ్రి ఈరయ్య, వీరయ్య (60),తండ్రి చాంద్యా,ఇద్దరూ జంపల్లి గ్రామానికి చెందిన వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద పీడీఎస్ బియ్యం రవాణాకు సంబంధించి ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేకపోవడంతో కేసు నమోదు చేసి,సుమారు 14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో పాటు బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వ చేయడం, రవాణా చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలకు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా100 కు ఫోన్ చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు నిద్రపోతున్నారా..

**కాంగ్రెస్ పార్టీ గిరిజనేతరుల పక్షమా..?**

**కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి,పార్టీల్లో పని చేసే ఆదివాసీలు పార్టీలకు రాజీనామా చెయ్యాలి..**

**డిమాండ్ చేసిన ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్..**

**అధికార పార్టీకి పట్టం కట్టింది ఆదివాసీలే..**


**మండల అధ్యక్షులు మోడెం నాగరాజు..**



**వాజేడు,జులై 21,(ప్రజావినికిడి):** ఐదో షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతర రాజకీయ పార్టీలు ప్రవేశించిన నాటి నుండి ఆదివాసీల ఆస్థిత్వం ప్రమాదం లో పడిందని ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్ మండల అధ్యక్షులు మోడెం నాగరాజు లు ఆరోపించారు. రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని ఎల్ టి ఆర్,పెసా వంటి పార్లమెంట్ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. సోమవారం వాజేడు మండల సమస్యలను ములుగు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాడానికి వెళ్లగా అక్కడ గ్రీవెన్స్ నామ మాత్రంగా జరిందని, జిల్లా కలెక్టర్ సరిగా ద్రుష్టి పెట్టక పోవడం పైన సాగర్ అసంతృప్తి వ్యక్తం చేసారు. ములుగు ఏజెన్సీ జిల్లా అని ప్రజలు తమ పనులు వదులుకొని తమ సమస్యలు చెప్పు కోవడానికి గ్రీవెన్స్ వస్తే కలెక్టర్ కలవకపోవడం ఎంతో నిరుత్సాహనికి గురి అవుతున్నారు అని అయన తెలిపారు. వాజేడు వెంకటాపురం మండలాలకు చెందిన చింతూరు కొండాపురం గ్రామాల ఆదివాసీలు అంగన్వాడీ ఉద్యోగాల్లో ఆదివాసీలకు అన్యాయం జరిగిందని పెసా గ్రామసభ పెట్టి ఏక గ్రీవంగా తీర్మానం చేసినట్టు తెలిపారు. షెడ్యూల్ ఏరియాలో పెసా గ్రామసభ తీర్మానమే అత్యున్నత మైనది అని దీన్ని ప్రభుత్వం ఏమోధించి తీరాలని అన్నారు. ఆదివాసీలు తమకున్న స్వయం నిర్ణయాధికారాన్ని వినియోగించి తమకు ఎం కావాలో నిర్ణయించు కుంటే దాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అన్నారు. అధికారులు రాజ్యాంగ దిక్కరణకు పాల్పడుతున్నారని సాగర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదివాసీల పైన ఉన్న వ్యతిరేఖతను ఎస్సి సెల్ నాయకుల ద్వారా ప్రకటించడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రం లో అన్ని ఎస్టీ నియోజక వర్గాల్లో ఆదివాసీలు కాంగ్రెస్ ను గెలిపించి అధికారం లోకి రావడానికి పట్టం కడితే ఆదివాసీల గ్రామసభ తీర్మాననానికి వ్యతిరేకం గా ప్రకటనలు ఇప్పించడం సిగ్గు చేటు అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవించలేని వారు అంబేద్కర్ వాదులు ఎలా అవుతారో సమాధానం చెప్పాలన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ తో పాటు ప్రతిపక్ష పార్టీలు అయిన బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీల్లో పని చేసే ఎస్టీ సెల్ నాయకులు నిద్రపోతున్నారని మండిపడ్డారు. అధికార,ప్రతిపక్ష పార్టీల్లో పని చేసే గిరిజనేతరులు ఆదివాసీల పెసా గ్రామసభ తీర్మాణాన్ని తప్పు పడుతున్నప్పుడు ఆయా పార్టీల్లో పని చేసే ఆదివాసీ నాయకులు తక్షణమే పార్టీలకు రాజీనామా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. వలస గిరిజనేతరుల కారణంగా ఐదో షెడ్యూల్ ఆస్తిత్వం ప్రమాదం లో పడితే ఏ ఒక్క రాజకీయ పార్టీ ఎందుకు మాట్లాడడం లేదన్నారు. 1/70, జీఓ3 వంటి షెడ్యూల్ చట్టాలను తొలింగించాలని కోర్టుల్లో కేసులు వేసిన మేక వన్నె పులులు ఈ గిరిజనేతర రాజకీయ పార్టీలు అన్నారు. రాజకీయ పార్టల్లో పని చేసే ఆదివాసీలు పార్టీలను వీడి ప్రజా పోరాటం లో పాల్పంచు కోవాలని పిలుపునిచ్చారు. వెంకటాపురం వాజేడు మండలాలకు చెందిన ఆదివాసీలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# లింగందానలో గడ్డి వాములకు దుండగుల నిప్పు

## సుమారు150 గడ్డి కట్టలు దగ్ధం, -కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** నియోజకవర్గంలోని కేశంపేట మండలంలోని లింగందాన గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి వాములకు నిప్పంటించడంతో సుమారు 150 గడ్డి కట్టలు పూర్తిగా దగ్ధమైనఘటనచోటుచేసుకుంది. ఈ ఘటనపై కేశంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం,లింగందాన గ్రామానికి చెందిన రైతు నాగిళ్ల నర్సింహ (65), తండ్రి పెంటయ్య సోమవారం కేశంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు,ఈ నెల 19వ తేదీ సాయంత్రం తన పశువులకు మేత వేసి ఇంటికి వెళ్లిన అనంతరం,20వ తేదీ తెల్లవారుజామున సుమారు 4.30 గంటలకు తన గడ్డి వాములకు మంటలు అంటుకున్నాయని సమాచారం అందింది. వెంటనే పొలానికి వెళ్లి చూడగా,తనకు చెందిన సుమారు 100 గడ్డి కట్టలు ఉన్న రెండు గడ్డి వాములు పూర్తిగా కాలిపోయినట్లు గుర్తించారు. అదే ఘటనలో పక్కనే ఉన్న రైతు నాగిళ్ల కృష్ణయ్యకు చెందిన సుమారు 50 గడ్డి కట్టలు కూడా మంటల్లో దగ్ధమైనట్లు తెలిసింది. గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే గడ్డి వాములకు నిప్పంటించి ఈ నష్టం కలిగించినట్లు ఫిర్యాదుదారు అనుమానం వ్యక్తం చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలనుసేకరిస్తూ,నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తుకొనసాగిస్తున్నారు. గ్రామాల్లో ఇలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిగా ఎండి.ఇబ్రహీం నియామకం..

**అధిష్ఠానానికి,ఎమ్మెల్యే శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన:ఎండీ ఇబ్రహీం**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎండి.ఇబ్రహీం పార్టీ అధిష్టానానికి,
స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ కు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి కి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

**ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పంది వెంకట్ రామ్ రెడ్డి**

**ఉద్యమకారుల కమిటీ సభ్యుడు రాములు నాయక్‌కు వినతిపత్రం**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పంది వెంకట్రామ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఉద్యమకారుల కమిటీ సభ్యుడు రాములు నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సుధాకర్,జాంగారి నర్సింలు, ఆనందీశ్వర రెడ్డి,రవిగౌడ్, వెంకటేష్,వాహెద్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

**వినతిపత్రంలో ప్రధానంగా ఈ డిమాండ్ల ప్రస్తావన..**

నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు.అలాగే ఉద్యమకారుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆరోగ్య బీమాసౌకర్యంకల్పించాలని,తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి ఉద్యమకారుడికి 250 గజాలఇంటిస్థలంకేటాయించడంతో పాటు గౌరవ భృతి చెల్లించాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని,ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారులకు తగిన గౌరవం,గుర్తింపు కల్పించాలని వినతిపత్రంలో కోరారు.

# రేవియాన్ వేదికను ఆవిష్కరించిన రేవా యూనివర్సిటీ, సేల్స్‌ఫోర్స్

**హిమాయత్ నగర్, (ప్రజావినికిడి):**
ఏజెంటిక్ ఏ సిఆర్ఎం అయిన సేల్స్‌ఫోర్స్, రేవా యూనివర్సిటీతో కలిసి,విద్యార్థుల విద్యా ప్రయాణం అంతటా వ్యక్తిగతీకరించిన అనుభవాలను అందించడానికి రూపొందించిన 'రేవియాన్' అనే ఏఐ డిజిటల్ వేదికను నేడు ఆవిష్కరించింది. అడ్మిషన్ల నుండి, అకాడమిక్స్ కాంపస్ సేవల వరకు విద్యార్థులకు అండగా నిలిచే ఈ వేదిక ఒక అనుసందానమైన,ఆధునిక ఏఐ సాంకేతికత కూడిన విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే డిజిట కు వ్యవస్థను నిర్మించాలనే యూనివర్సిటీ ఆశయానికి పూర్తిస్థాయిలో తోడ్పడుతుందనీ పేర్కొంది. ఏజెంట్‌ఫోర్స్ ఫార్ ఎడ్యుకేషన్ , ఏజెంట్‌ఫోర్స్ ఫార్ మార్కెటింగ్, ఏజెంట్‌ఫోర్స్ 360 సాంకేతికతల బలంతో రూపుదిద్దుకున్న రేవియాన్, సేల్స్‌ఫోర్స్‌తో రేవా యూనివర్సిటీ సాగిస్తున్న నాలుగేళ్ల డిజిటల్ ప్రయాణంలో అత్యంత విశేషమైన మైలురాయిగా నిలుస్తుందనీ వెల్లడించింది.ఏజెంట్‌ఫోర్స్ ఫార్ ఎడ్యుకేషన్ మద్దతుతో నడిచే సేల్స్‌ఫోర్స్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ స్టూడెంట్ లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ యూనివర్సిటీ సమగ్ర నూతన ఆవిష్కరణల ప్రయాణానికి ఎంతో బలాన్ని ఇస్తాయనీ తెలిపింది. భారతదేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా తన బి.టెక్ సిలబస్‌లో సేల్స్‌ఫోర్స్‌ను చేర్చిన రేవా యూనివర్సిటీ, ట్రైల్‌హెడ్ సేల్స్‌ఫోర్స్ లాబ్స్ వేదికల ద్వారా సేల్స్‌ఫోర్స్ అడ్మినిస్ట్రేషన్, ప్లాట్‌ఫారమ్ డెవలప్‌మెంట్, ఏజెంట్‌ఫోర్ట్ ఇంటెలిజెన్ట్ సిస్టమ్స్ ముల్‌సాఫ్ట్ అనిపాయింట్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రత్యేక శిక్షణ మార్గాలను అందిస్తోందనీ పేర్కొంది. అదనంగా, అధ్యాపకుల బోధనా నైపుణ్యాలను మెరుగుపరిచే కార్యక్రమాలు సంస్థ స్థాయిని పెంచాయనీ వెల్లడించింది.దీని ద్వారా 2026, 2027 విద్యా సంవత్సరాల కాలంలో,ఈ కేంద్రం ద్వారా సేల్స్‌ఫోర్స్ నైపుణ్యాలతో 2,000 మందికి పైగా విద్యార్థులను యూనివర్సిటీ విజయవంతంగా తీర్చిదిద్దుతోందని పేర్కొంది.ఈ కార్యక్రమం గురించి రేవా యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పి.శ్యామ రాజు మాట్లాడుతూ టెక్నాలజీ, నూతన ఆవిష్కరణలు మానవ సామర్థ్యం కలయికలోనే ఉన్నత విద్య భవిష్యత్తు దాగి ఉందని రేవా యూనివర్సిటీ గట్టిగా నమ్ముతుందన్నారు.

# ఘనంగా వారాహి నవరాత్రి ఉత్సవాలు





**ఎల్బీనగర్,జులై 20,(ప్రజావినికిడి):** వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట్ మారుతి నగర్ లో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఉత్సవాలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అభిషేకాలు అర్చనలు చేశారు.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ఐదవ రోజు సందర్భంగా అమ్మవారికి విశేషంగా ద్రవ్యాలతో అభిషేకం అలంకరణ, లలితా సహస్రమణామ అదే విధంగా మహిళలచే సామూహిక కుంకుమార్చన రేలంగి ఫణి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు గతంలో కాశీ,తమిళనాడు ప్రాంతంలో మాత్రమే నిర్వహించే వారని ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కూడా నిర్వహించుకోవడం జరుగుతుందని అర్చకులు ఫణి శర్మ అన్నారు.అమ్మవారి కృప కటాక్షాలు అందరికి కలిసి సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు.

# పట్టణంలోని 9వ వార్డు వెంకటరమణ కాలనీ నూతన అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎన్.చంద్రశేఖర్ - ప్రధాన కార్యదర్శిగా ఇసునాతి శ్రీనివాస్**





**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**
పట్టణంలోని 9వ వార్డు పరిధిలోని వెంకటరమణ కాలనీలో నూతన అభివృద్ధి కమిటీని సోమవారం కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీలోని పార్కులో నిర్వహించిన సమావేశంలో కాలనీవాసులు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎన్. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఇసునాతి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అమర్నాథ్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా గార్లపాటి శ్రీనివాస్,కోశాధికారిగా నరసింహులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ,
తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీ వాసులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో పాటు మున్సిపల్ చైర్మన్,స్థానిక కౌన్సిలర్ అశోక్ సహకారంతో వెంకటరమణ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు.కాలనీలో రోడ్లు,డ్రైనేజీ,వీధి దీపాలు, తాగునీటి వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని,ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కాలనీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తామనిఆయనపేర్కొన్నారు. ఈ సమావేశంలో గాదె సుధాకర్,డాక్టర్ ఎన్. గణేష్ కుమార్,నక్కనరసింహులు,కే.యాదయ్య,ప్రభాకర్,శివ కుమార్,కృష్ణారెడ్డి, సంఖ్యయ్య,రవీందర్ రెడ్డి, వెంకటేష్ గుప్త,సంజీవ రెడ్డి, లింగం గౌడ్,సత్యనారాయణ, పల్లాటి ప్రభాకర్,రిజ్వాన్,ఆర్ల జంగయ్య,చెన్నారం ప్రవీణ్,కే.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు,రేపు బల్కంపేట ఎల్లమ్మకళ్యాణోత్సవం

**వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలిరానున్న భక్తులు**

**-ట్రాఫిక్ డైవర్షన్ ప్రకటించిన పోలీసులు**



**హైదరాబాద్,జులై 20, (ప్రజావినికిడి):**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆషాడం బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లోని బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం, రథోత్సవం.. మంగళవారం, బుధవారం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా పోటెత్తనున్నారు. ఈ నేపథ్యంలో బల్కంపేట పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసి పోనుంది. దాంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను మరో మార్గంలో మళ్లిస్తామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ వెల్లడించారు. గ్రీన్‌ల్యాండ్స్, సత్యం థియేటర్ నుంచి బల్కంపేట, ఫతేనగర్ వైపు వెళ్లే వాహనాలు ఎస్ఆర్ నగర్ టి జంక్షన్, బీకే గూడ మీదుగా సనత్‌నగర్ వెళ్లాల్సి ఉంటుందని వివరించారు. ఫతేనగర్ ఫ్లై ఓవర్ నుంచి బల్కంపేట వైపు వాహనాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. కట్టమైసమ్మ గుడి, బేగంపేట వైపు మళ్లిస్తామని పేర్కొన్నారు. గ్రీన్‌ల్యాండ్స్ – ఫుడ్ వరల్డ్ నుంచి బల్కంపేట వైపు వాహనాలకు నో ఎంట్రీ అని చెప్పారు. బేగంపేట, కట్టమైసమ్మ ఆలయం నుంచి బల్కంపేట వైపు వచ్చే ట్రాఫిక్‌ను సత్యం థియేటర్, మైత్రీవనం వైపు మళ్లిస్తామని అన్నారు. ఎస్ఆర్ నగర్ టి జంక్షన్ నుంచి ఫతేనగర్ వరకు ఉన్న చిన్న సందులు అన్నీ మూసివేస్తామని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఆర్ అండ్ బీ కార్యాలయం, జిహెచ్ఎంసి గ్రౌండ్, నేచర్ క్యూర్ హాస్పిటల్ వద్ద సౌకర్యం కల్పించామని వివరించారు. ఈ ప్రాంతం వైపు వచ్చే వారు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని వాహనదారులకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు ఎన్డీయే ప్రభుత్వానికీ డిమాండ్





**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మహిళా రిజర్వేషన్ల వేదిక ఆధ్వర్యంలో దేశవ్యాపితంగా మహిళా రిజర్వేషన్లు 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాపిత పిలుపులో భాగంగా భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎనఎఫఐడబ్ల్యు),అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), ప్రగతీశీల మహిళా సంఘం, చైతన్య మహిళా సంఘం ఇతర ప్రజా సంఘాల నాయకత్వంలో హైదరాబాద్, ఖైరతాబాద్ చౌరస్తా గవర్నర్ కార్యాలయానికి సమీపంలో నిరసన ధర్నా నిర్వహించటం జరిగింది.ఈ ధర్నాను ఉద్దేశించి భారత జాతీయ మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు శ్రీమతి పి.ప్రేంపావని 1994లో యుఎఫ్ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించగా కొన్ని పార్టీలు బీసీ రిజర్వేషన్లను పొందుపర్చాలని డిమాండ్‌పై దేశవ్యాపిత అభిప్రాయ సేకరణ కోసం శ్రీమతి గీతా ముఖర్జీ ప్రముఖ సిపిఐ పార్లమెంట్ సభ్యురాలు నాయకత్వాన పార్లమెంటరీ కమిటీని వేసి నివేదికను 2 సంవత్సరాల లోపు నివేదికను సమర్పించాలని కోరగా ఇచ్చిన గడువుకు సంవత్సరం ముందే నివేదికను సమర్పించటం జరిగింది.ఆనాటి పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి సుష్మాస్వరాజ్ మహిళా రిజర్వేషన్ల పట్ల తమ పార్టీకి సంపూర్ణమైన అంగీకారం ఉందని ఉభయ సభల్లో ప్రకటించటం జరిగింది.ఆ బిల్లు అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ కేంద్రంలో ఏన్డీయే ప్రభుత్వం వచ్చే వరకు కూడా దాని ప్రస్తావన లేకుండాపోయింది. బిజెపి నేతృత్వంలోని ఏన్డీయే ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయిన మహిళా రిజర్వేషన్ బిల్లు ఎండమావిలానే తయారైంది. 2013లో లోక్ సభలో కూడా ఆమోదం పొందిన ఈ బిల్లు అమలుకు కేంద్ర ప్రభుత్వంప్రతిసారి ఏదో ఒక సాకుతో మోకాళ్ళు అడ్డటాన్ని తీవ్రంగా విమర్శించారు.మనువాద సంస్కృతికి వారసులైన బిజెపి వారు మాటల్లో మహిళల అభివృద్ధిని చెపుతూ చేతల్లో వారిని వంటింటికి పిల్లలు కనే యంత్రల్లాగా ఉండాలనేదే వారి ధ్యేయం. అందువల్లే ఈ బిల్లు నేటికి అమలుకు నోచుకోలేదని గత బెంగాల్ ఎన్నికల సందర్భంగా మహిళల ఓట్ల కోసం పార్లమెంట్‌లో రిజర్వేషన్ బిల్లు పెడుతున్నామని దానికి నియోజకవర్గాల పునర్విభజన చట్ట సవరణ జోడించటంతో పార్లమెంట్‌లో విపక్షాలు బిల్లులు ఓడించాయి. ఏన్డీయే ప్రభుత్వం ఇంకా ఎంతకాలం మహిళలను మోసం చేయలేదని, రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో మహిళా సమాఖ్య కార్యదర్శి యం.డి.ఫైమీదా మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ల బిల్లుకోసం భారత జాతీయ మహిళా సమాఖ్య మొదటి నుండి పోరాడుతుందని, ఈ మధ్య కాలంలో మహిళల రక్తంతో ముద్రవేసిన పోస్టు కార్డులను కూడా ప్రధాన మంత్రికి పంపటం జరిగిందని బిజెపి ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఓటమి కాయమని మహిళలంతా రిజర్వేషన్లు అమలు చేసే వరకు పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో మహిళా సమాఖ్య హైదరాబాద్ అధ్యక్షురాలు పడాల నళిని, కార్యదర్శి అంజూమ్, యువ మహిళా విభాగం నాయకురాలు జ్యోతి శ్రీమాన్, ఐద్వా నాయకులు జ్యోతి,అరుణ జ్యోతి,మల్లు లక్ష్మి,అనసూయ పిఓడబ్ల్యు, స్వరూప పిఓడబ్ల్యు-1 తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా ఈశ్వరమ్మ యాదవ్‌కు ఘన సన్మానం

**సేవలను గుర్తించి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**కష్టపడి పనిచేసే నాయకులకు కాంగ్రెస్‌లో గుర్తింపు ఉంటుందని గడ్డం శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్య**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమితులైన శ్రీమతి పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే నాయకులకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని, వారి సేవలను గుర్తించి పార్టీ తగిన బాధ్యతలు అప్పగిస్తుందని అన్నారు.యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమితులైన ఈశ్వరమ్మ యాదవ్ భక్తులకు సేవలందిస్తూ, దేవస్థాన అభివృద్ధికి విశిష్ట కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆమె సేవలను గుర్తించి ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ షాద్‌నగర్ తాలూకా అధ్యక్షులు షాబాద్ మల్లేష్ యాదవ్, అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ మల్లయ్య యాదవ్, మధుకర్ యాదవ్,మల్లేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకుడు వట్టెల లింగం యాదవ్, గ్రంథాలయం గ్రేడ్-2 డైరెక్టర్ చీపిరి శివరాములు యాదవ్,గడ్డం సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్నఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**మెడికల్ అండ్ హెల్త్ కాలనీలో బోనాల పండుగ నేపథ్యంలో ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిబి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని మెడికల్ అండ్ హెల్త్ కాలనీలో నిర్వహించిన ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఫలహార బండి ఊరేగింపులో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలంతా సుఖశాంతులు,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు చింతల రవికుమార్,నిర్వాహకులు అఖిలేష్ గౌడ్,సుజనా,కాలనీ సభ్యులు,నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహదూర్‌గూడ భూములపై హైకోర్టు కీలక నిర్ణయం

**తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు చర్యలు తీసుకోవద్దని ఆదేశం**

**హైదరాబాద్,జులై 20,(ప్రజావినికిడి):** శంషాబాద్ మండలం, బహదూర్‌గూడ భూములపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. బహదూర్‌గూడ భూముల్లో ప్రభుత్వం ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. సర్వే నంబర్లు 3, 4లో ఉన్న 28 ఎకరాలు తమవేనంటూ నలుగురు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు సోమవారం ఆ పిటిషన్‌పై విచారణ జరిపింది. సర్వే నంబర్లు 3, 4లో ఉన్న 28 ఎకరాల భూమిలో పిటిషనర్లు 30 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నారని పిటిషనర్ల తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. పిటిషనర్లుగా ఉన్న నలుగురు రైతుల పాస్ పుస్తకాల్లో అధికారుల సంతకాలు లేవని, కొన్నేళ్లుగా అక్కడ వ్యవసాయం చేస్తున్నారు కాబట్టే తమ భూమి అంటున్నారని ఆయన హైకోర్టుకు తెలిపారు. ఆ భూమి ప్రభుత్వ భూమి అని అన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు పిటిషనర్ల తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు నలుగురు రైతుల భూముల్లో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు జారీ చేసింది.

------------

# నేడు,రేపు కొడంగల్‌లో సిఎం పర్యటన

**హైదరాబాద్,జులై 20, (ప్రజావినికిడి):** నేటి నుంచి రెండు రోజులపాటు కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఎడ్యుకేషన్ హబ్ పనుల పరిశీలించి, నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు దుద్యాల్ మండలం, హకీంపేట గ్రామంలోని ఎడ్యుకేషన్ హబ్ ను పరిశీలించనున్నారు. సాయంత్రం 5 గంటలకు కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించనున్నారు. రాత్రికి కొడంగల్ లోనే బస చేయనున్న ముఖ్యమంత్రి, బుధశారం 10 గంటలకు స్థానిక నాయకులు, సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు ప్రకటించారు.

# అంతర్జాతీయ ప్లాస్టిక్ నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ..

**హిమాయత్ నగర్,(ప్రజా వినికిడి):** ప్లాస్టిక్ వాడకం నిత్య జీవితంలో భాగమైనప్పటికీ, దీనివల్ల మానవ ఆరోగ్యానికి పర్యావరణానికి తీవ్రమైన నష్టాలు, వ్యాధులు సంక్రమిస్తున్నాయని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కె పురుషోత్తం రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హరిబోలిలోని రిఫాయం హైస్కూల్లో అంతర్జాతీయ ప్లాస్టిక్ నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్లాస్టిక్ భూమిలో కరిగిపోవటానికి వందల సంవత్సరాలు పడుతుందని దీనివల్ల భూమి, నీరు కలుషితమై మైక్రో ప్లాస్టిక్ గా మారి మానవ శరీరంలో చేరుకొని భయంకరమైన వ్యాధులకు కారణం అవుతాయని ఉదాహరణలతో వివరించారు. ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ సి.ఉమా మహేశ్వర్ రెడ్డి ప్రధాన వక్తగా మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లలో వేడి టీ,కాఫీ, ఆహారాన్ని సేవించడం వల్ల క్యాన్సర్,హార్మోన్ల సమతుల్యత, రోగనిరదశక్తి తగ్గటం వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని వివరించారు. మొఘల్ పుర పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ




పి.సాయికుమార్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ తో తయారుచేసిన వస్తువులను కాల్చడం వల్ల విడుదల అయ్యే విషపు వాయువులు గాలి నీ కలుషితం చేసి శ్వాసకోస వ్యాధులకు దారితీస్తాయని వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ స్వాగతం స్వాగతం ఉపన్యాసం చేస్తూ గత 40 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ,ఓజోన్ పొర పరిరక్షణ తదితర అంశాలలో నిర్విరామంగా, నిరంతరం చేస్తున్న ప్రజా జాగృతి కార్యక్రమాలను వివరించారు.

ఈ సందర్భంగా జ్ఞాన భారతి మోడల్ హై స్కూల్ గౌలిపుర, రేఫా ఇ ఆమ్ హై స్కూల్ విద్యార్థి విద్యార్థినులు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు మెడల్స్,ప్రశంసా పత్రం అదేవిదంగా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాతబస్తీ నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్న ఉత్తంకొటారిని శాలువా, మెమెంటో, నియామక పత్రంతో అతిధులు ఘనంగా సన్మానించి అభినందించారు. పాతబస్తీ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దేష్ ముదిరాజ్ ,టి సి సి కార్యదర్శి హైకోర్టు న్యాయవాది మహమ్మద్ అక్తర్ షరీఫ్,పాఠశాల కరస్పాండెంట్ మరియు సెక్రెటరీ శ్రీ ఎస్ పుల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు..కే.నీరజ ప్రోగ్రాం సలహాదారులు ఎమ్.విద్యావతి, కోఆర్డినేటర్లు మొహమ్మద్ షాహిద్ అలీ, కే.రవీందర్,జి వేణుగోపాల్,కె శ్యామ్ రావు ముదిరాజ్, బిచ్చుకారి సూర్య, పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్ చంద్రకళ, ఆర్ వసంత ,ఎస్, వెంకట్ రెడ్డి,పివి ప్రమోద్ కుమార్ లు పాల్గొని ప్రసంగించారు.

# మారుతీనగర్‌ఆఫీసర్స్ కాలనీ పార్కు స్థలాన్ని పరిరక్షించాలి..

**-అధికారుల హామీతో బీజేపీ నిరసనకు ఫలితం..-స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..**






**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మారుతీనగర్ అలాగే ఆఫీసర్స్ కాలనీకి చెందిన పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి భవన నిర్మాణం చేపడుతున్నారని స్థానిక ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు తీసుకోకపోవడంతో,సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఎల్బీనగర్ అసెంబ్లీ బీజేపీ పార్టీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి అలాగే బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఎదుట వినూత్న రీతిలో "వంటావార్పు" కార్యక్రమంతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా లచ్చి రెడ్డి గత కొన్ని రోజులుగా పార్కు స్థల ఆక్రమణపై అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడం పట్ల బీజేపీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ నాయకుల నిరసనకు స్పందించిన అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని,పార్కు స్థలాన్ని పరిరక్షిస్తామని, అక్రమంగా కబ్జా చేసి భవన నిర్మాణం చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పార్కు స్థలాన్ని జెసిపి సహాయంతో శుభ్రం చేయడం జరుగుతుంది.

కాలనీ ప్రజలకు ఎంతో అవసరమైన పార్కు స్థలాన్ని కాపాడేందుకు నిరంతరం కృషి చేసిన ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డికి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డికి,అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలకు కాలనీవాసులు తమ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, హస్తినాపురం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీధర్ రావు, సీనియర్ నాయకులు అంజన్ కుమార్ గౌడ్,విజయ్ కుమార్,నూతి శ్రీనివాస్,డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ నాథ్,విష్ణువర్ధన్ రెడ్డి,ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భార్గవ్ తేజ,మహిళా నాయకురాలు కవితా రెడ్డి, బీజేపీ నాయకులు శంకరయ్య గౌడ్, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రవి శంకర్,కృష్ణారెడ్డి, సంగమేశ్వర్, శ్రీనివాసరావు,కిషోర్,విజయ్ కుమార్, నరసింహ, సిద్దేశ్వర్, రఘువీర్,గిరి, దుర్గా,వినోద్, మరియు కాలనీ మారుతి నగర్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, ఆఫీసర్స్ కాలనీ అధ్యక్షులు బాలాజీ,వెంకట్ రెడ్డి,నాయుడు, శ్రీనివాస్,అనిల్ కుమార్ కాలనీ సభ్యులు అరుణ, దుర్గ,స్వాతి, సత్య,ఉమా, శారద,బిందు, సత్యవేణి, మాధవి,భార్గవి, యాదమ్మ, సుచిత్ర,సరిత, ప్రసన్న,అశ్విని, సునీత,శ్రీ మాల, మహేశ్వరి, రమ్య,నాగలక్ష్మి, శారద తదితరులు ఉన్నారు

# ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

**ఇందిరమ్మ పాలనలో బాలింతకు కూడా భరోసా లేదు**

**బాన్సువాడ ఘటనపై స్పందించన ప్రభుత్వం**

**నిమ్స్‌లో బాలింతను పరామర్శించిన హరీష్ రావు**




**హైదరాబాద్,జులై 20, (ప్రజావినికిడి):** ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బాన్సువాడ మాతా శిశు ఆస్పత్రిలో చికిత్స వికటించి, నిమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాలింతలను హరీశ్‌రావు పరామర్శించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన జరిగిన పది రోజులవుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని మండిపడ్డారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదుగురు బాలింతలు నిమ్స్‌లో చికిత్స పొందుతున్నార హరీశ్‌రావు తెలిపారు. వీరిలో ముగ్గురు డయాలసిస్‌పై ఉన్నారని పేర్కొన్నారు. తెల్లరక్తకణాలు తగ్గాయి.. కిడ్నీ, లంగ్స్ ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నారని చెప్పారు. బాలింతల నుంచి పసిగుడ్డులకు ఇన్‌ఫెక్షన్ సోకిందని తెలిపారు. బాలింతల నుంచి పాలు తాగడం వల్ల నీలోఫర్‌లో పసిగుడ్డులు చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలింతలు పూర్తిగా కోలుకోకుండా పసిగుడ్డులను ఎవరు చూసుకుంటారని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆరుగురికి 10వ తేదీన ఇన్‌ఫెక్షన్ వచ్చిందని, నలుగురికి 11వ తేదీన సిజేరియన్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. థియేటర్ మెయింటెనెన్స్ సరిగ్గా లేక ఇన్‌ఫెక్షన్ సోకిందని బాధితులు అంటున్నారని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కూడా కారణమని అంటున్నారని అన్నారు. కాలం చెల్లిన మందులు వాడినందుకే ఈ పరిస్థితి వచ్చింటున్నారని తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. ఘటన జరిగిన పది రోజులవుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని మండిపడ్డారు. వైద్యారోగ్య అధికారులు కనీసం పరామర్శించిన పాపాన పోలేదని విమర్శించారు. ఘటన నుంచి గురించి పూర్తిస్థాయి విచారణకు ఆదేశించలేదని అన్నారు. బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక పేషెంట్ నగలు అమ్మి, అప్పు తెచ్చి వైద్య చికిత్సలు చేయించామని కుటుంబీకులు చెప్పారని హరీశ్‌రావు తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని విమర్శించారు. ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కేసీఆర్ హయాంలో గర్భిణులకు న్యూట్రీషన్ కిట్, బాలింతలకు కేసీఆర్ కిట్‌లు ఇచ్చామని తెలిపారు. మహిళల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. అమ్మ ఒడి వాహనాల్లో బాలింతలను సురక్షితంగా ఇళ్లకు చేర్చామని చెప్పారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలు గణనీయంగా తగ్గాయని అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ప్రజాగొంతుకకు ప్రతిపక్షాల తోడేదీ ?

**జూలై 20 (ప్రజావినికిడి):**
దేశంలో ఆందోళనలను పట్టించుకునేందుకు పాలకులకు తీరిక లేకుండా పోయింది. కేంద్రంలోని ప్రభుత్వమైనా, రాష్ట్రాల్లోని వివిధ పార్టీల నేతృత్వంలో ఉన్న ప్రభుత్వాలకైనా ఇది కనపడడం లేదు. అన్నా హజారే లాంటి వారు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకునే స్థితిలతో పాలకులు లేరు. రాజకీయ అవినీతిపై ఆయన యుద్ధం చేస్తున్నా, ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. తాజాగా సామాజిక కార్యకర్త, విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఇరవైరోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర ఆమరణ దీక్షలో ఉన్నారు. ఆయన ఎందుకు దీక్ష చేస్తున్నారు..ఎందుకు నిరసనలకు దిగారన్న కనీస ఆలోచన కూడా చేసే పరిస్థితిలో కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం లేదు. ఎన్‌డిఎకు మద్దతు ఇస్తున్న పార్టీలు కూడా కిమ్మనడం లేదు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యంలో పనికిరాదు. మొత్తంగా పోటీ పరీక్షల విశ్వసనీయత దెబ్బతినివున్న పరిస్థితుల్లో ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్న సంస్కరణలపై మాట్లాడటా నికీ, తగిన చర్యలు చేపట్టడానికీ ప్రభుత్వానికి అభ్యంతరం ఉండనక్కరలేదు. ప్రజల పక్షాన నిరశనలు, ఉద్యమాలు చేయడం వాంగ్‌చుక్‌కు కొత్తకాదు. రేపోమాపో ఆయన దీక్ష విరమించినా ఎవరూ దానిని వైఫల్యంగా భావించరు. కానీ, నెలన్నరనుంచి సాగుతున్న ఈ ఉద్యమాన్ని బేఖాతరు చేయడం ప్రభుత్వానికి అప్రదిష్ఠతెస్తుంది, మానవత్వం, జవాబుదారీతనం కొరవడ్డాయన్న అభిప్రాయానికి తావిస్తుంది. శాంతియు తంగా సాగుతున్న నిరసనను అలాగే ముగిసేట్టు చూడాల్సిన బాధ్యత ఇరుపక్షాలపైనా ఉంది. కొందరు నిస్వార్థ పరులు దేశం కోసం ఏదో చేయాలన్న తపనలో ఉంటారు. వారు తమ ఆకాంక్షను నిరసలన ద్వారా తెలియచేస్తారు. వాటిని గుర్తించి నిర్ణయాలు



తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అలా జరగడం లేదు. తాజాగా సోనమ్ వాంగ్ చుక్ దీక్ష ఈ కోవలోకే వస్తుంది. నీట్ తప్పిదాలకు బాధ్యత వహిస్తూ కేంద్రవిద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో వాంగ్‌చురక్ దీక్షకు దిగారు. నిజానికి సోనమ్ ను పిలిచి మాట్లాడవచ్చు. లూఏదా ఆయన దీక్షను విరమించేలా, ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించ వచ్చు. కానీ ప్రభుత్వం అలా చేయకుండా యాన దీక్ష భగ్నానికి యత్నించింది. అంటే దీక్షలను కూడా తట్టుకునే స్థితిలో పాలకులు లేరని గుర్తించాలి. 1984లో లద్దాఖ్ వాసులకు ఎస్టీ హోదా ఇవ్వాలంటూ వాంగ్‌చుక్ తండ్రి వాంగ్యాల్ ఇలాగే దీక్షకు దిగితే నాటి ప్రధాని ఇందిరాగాంధీ స్వయంగా లెహ్ వెళ్ళి, డిమాండ్లు నెరవేరుస్తానని హామీ ఇచ్చి దీక్ష విరమింపచేసిన విషయం మరచిపోరాదు. 2011లో సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారే దీక్ష సందర్భంలోనూ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మానవతా దృక్పథంతో వ్యవహరించారు. అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ చర్చించడం ద్వారా పెద్దమనసు చాటుకున్నారు. వాంగ్‌చుక్ ఈ దీక్షకు దిగడానికి బీజేపీమీద ఆయనకు ఉన్న పాతకక్షలే కారణమంటూ కొన్ని హిందీ చానెళ్ళలోనూ, సోషల్ మీడియాలోనూ బురదజల్లే పని జోరుగా సాగడం దారుణం కాక మరోటి కాదు. ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించిందని, పదికేజీలకు పైగా బరువు తగ్గారని, దీక్షసాగితే కీలక అవయవాల పై దుష్ప్రభావాలు తప్పవని వైద్యబృందం హెచ్చరించడంతో పోలీసులు ఆయనను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఈ పనిచేసే ముందు వాంగ్‌చుక్‌తో మాట్లాడివుంటే పాలక పార్టీ పెద్దల గౌరవం తగ్గేది ఏమీ లేదు.. ఆయన ప్రాణానికి ప్రమాదం ఉన్నది కనుక, దీక్ష విరమింపచేయా లంటూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేస్తూ, ప్రతీ పౌరుడి ప్రాణమూ విలువైనదేనని, వాంగ్‌చుక్‌కు ప్రభుత్వ వైద్యులతో నిరంతర పరీక్షలు నిర్వహిస్తూ, వైద్యపరమైన చర్యలన్నీ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ఆయనతోపాటుగా ఆమరణదీక్షలో ఉన్న ముగ్గురు విద్యార్థినేతల ఆరోగ్యం బాగా దిగజారిందని, తక్షణమే దీక్షవిరమించాల్సిందిగా ఒకరిని వైద్యులు హెచ్చరించినట్టుగా వార్తలు వస్తున్నాయి. వాంగ్‌చుక్ మాత్రం తాను బయటకు బలహీనంగా కనిపిస్తున్నా, లోన గట్టిగానే ఉన్నానని హామీ ఇస్తున్నారు. తనను దీక్ష విరమించుకోవాలని ఒత్తిడి చేయవద్దని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వాంగ్‌చుక్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా, పార్లమెంట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయినా, ఎన్‌డిఎ పక్షనేతలు ఎవ్వరు కూడా వాంగ్‌చుక్‌ను పలకరించలేదు. ఆయన పక్షాన నిలవడానికి వారికి ధైర్యం లేకుండాపోయింది. దీక్షాస్థలిని సందర్శించి మద్దతు ప్రకటిస్తున్న ప్రముఖులు, నేతలు లేకపోలేదు. కొందరు స్వయంగా వచ్చి సంఘీభావం ప్రకటిస్తే, బీజేపీ ప్రభుత్వ కఠినవైఖరిని పలు వేదికలద్వారా మరికొందరు ప్రశ్నిస్తున్నారు. నీట్ వైఫల్యం మీద స్వయంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ, ధర్మేంద్రప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ, కాస్తంత ఆలస్యంగానైనా వాంగ్‌చుక్ పక్షాన మాట్లాడుతోంది. ఇకపోతే లద్దాఖ్‌కు రాష్ట్రహోదా, ఆరో షెడ్యూల్ రక్షణల కోసం గత ఏడాది వాంగ్‌చుక్ సుదీర్ఘపోరాటం చేసినప్పుడు కూడా ప్రభుత్వం ఏమాత్రం లక్ష్యపెట్టలేదు. పైగా, హింసను ప్రేరేపించారన్న ఆరోపణలతో, ఆయన మీద జాతీయ భద్రతాచట్టాన్ని ప్రయోగించి, జైల్లో పడేశారు. 170 రోజులు జైల్లో ఉన్నాక, సుప్రీంకోర్టులో కేసు చివరివిడత విచారణకు రెండురోజుల ముందు ప్రభుత్వం ఆయనను విడుదలచేసింది. దానితోపాటు, ఆయనను అరెస్టుచేయడానికి ప్రాతిపదికలుగా వాడిన పాకిస్థాన్‌తో సంబంధాలు, అనుమానస్పద విదేశీపర్యటనలు, అక్రమ విరాళాల సేకరణ ఇత్యాది ఆరోపణలను కూడా గాలికి వదిలేసింది. ఓ రకంగా ప్రజల గొంతుకపై పాలకులు అంకుశం దింపుతున్నారు. తాముకోరుకున్నట్లుగా పాలన సాగిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించడం లేదు. ఇందుకు తాజా ఘటనలే నిదర్శనం.

# సాధారణ నీటిలో అపార శక్తి..?

## భారత సంతతి భౌతిక శాస్త్రవేత్త సంచలన ప్రతిపాదన

**నీటిలో విద్యుత్ ప్రయోగిస్తే భారీ పేలుళ్లు.. శతాబ్దాల రహస్యంపై భారత శాస్త్రవేత్త ముందడుగు**

**నీటి అణువుల మధ్య హైడ్రోజన్ బంధాల శక్తి విడుదల వల్లే పేలుళ్లని వెల్లడి**

**ఈ సిద్ధాంతం నిరూపితమైతే సాధారణ నీటితోనే స్వచ్ఛ ఇంధనం ఉత్పత్తికి అవకాశం**

**జూలై 20 (ప్రజావినికిడి):**
సాధారణ నీటిలో విద్యుత్‌ను ప్రవహింపజేసినప్పుడు అనూహ్య రీతిలో భారీ పేలుళ్లు సంభవించడానికి గల కారణాలను తాను కనుగొన్నట్లు భారత సంతతికి చెందిన 84 ఏళ్ల భౌతిక శాస్త్రవేత్త యోగేంద్ర నారాయణ్ శ్రీవాత్సవ వెల్లడించారు. శతాబ్దానికి పైగా శాస్త్రవేత్తలకు అంతుచిక్కని ఈ రహస్యాన్ని తాను ఛేదించానని ఆయన పేర్కొన్నారు. సాధారణ నీటిలోనే అపారమైన శక్తి నిక్షిప్తమై ఉంటుందని, సరైన పరిస్థితుల్లో దానిని వెలికితీయవచ్చని ఆయన ప్రతిపాదిస్తున్నారు. ఈ ఆవిష్కరణ గనుక నిరూపితమైతే భవిష్యత్తులో స్వచ్ఛ ఇంధన ఉత్పత్తికి కొత్త మార్గాలు సుగమం కావచ్చు.ఈ అంశంపై



1907 నుంచే పరిశోధనలు కొనసాగుతున్నాయి. నీటిలో అధిక వోల్టేజీ విద్యుత్‌ను ప్రసరింపజేసినప్పుడు, వినియోగించిన విద్యుత్ కంటే అత్యధిక శక్తితో పేలుళ్లు సంభవించడాన్ని, శీతల పొగమంచు సూపర్‌సోనిక్ వేగంతో వెలువడడాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే నీరు వేడెక్కకపోవడంతో, ఈ ప్రక్రియ ఆవిరి వల్ల జరిగింది కాదని వారు నిర్ధారించారు. నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అయిన శ్రీవాత్సవ ఈ మిస్టరీకి తనదైన వివరణ ఇచ్చారు. నీటి అణువుల మధ్య ఉండే హైడ్రోజన్ బంధాలలో శక్తి నిల్వ ఉంటుందని, విద్యుత్ ప్రక్రియకు గురైనప్పుడు ఆ బంధాలు ఒక్కసారిగా విచ్ఛిన్నమై అపారమైన శక్తి విడుదలవుతుందని ఆయన సిద్ధాంతీకరించారు.
ఈ సిద్ధాంతం రుజువైతే, కేవలం నీటి ఆధారంగా తక్కువ ఖర్చుతో స్వచ్ఛమైన ఇంధనాన్ని ఉత్పత్తి చేసే సాంకేతికతకు దారులు తెరుచుకుంటాయి. ముఖ్యంగా ఇంధన కొరత, కాలుష్యం వంటి తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్న భారత్ వంటి దేశాలకు ఇది ఒక వరంగా మారుతుంది.అయితే, శ్రీవాత్సవ ప్రతిపాదన ప్రస్తుతం ప్రయోగ దశలోనే ఉంది. దీనికి శాస్త్రీయ ప్రపంచం నుంచి ఇంకా అధికారిక ఆమోదం లభించలేదు. గతంలో జరిగిన ప్రయోగాలలో శక్తిని లెక్కించడంలో లోపాలు ఉండి ఉండవచ్చని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సిద్ధాంతాన్ని లోతుగా పరిశీలించేందుకు ప్రైవేట్ నిధులతో త్వరలో ప్రయోగాలు ప్రారంభం కానున్నాయి. రాబోయే కాలంలో జరిగే పరిశోధనలే ఈ వాదనలోని వాస్తవికతను తేల్చనున్నాయి.

# అమెరికా వీసాలపై కొత్త నిబంధన..

## భారత విద్యార్థులు చదువు మధ్యలోనే వెనక్కి రావాల్సిందేనా?

**జూలై 20 (ప్రజావినికిడి):**
అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న, పరిశోధనలు చేస్తున్న వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేలా అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎఫ్-1 (విద్యార్థి), జే-1 (పరిశోధన) వీసాలపై నాలుగేళ్ల గరిష్ఠ కాలపరిమితిని విధిస్తూ కొత్త నిబంధనను ఖరారు చేసింది. ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు తమ డిగ్రీలు, పరిశోధనలు పూర్తికాకముందే దేశం విడిచి వెళ్లాల్సి వస్తుందని 'ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పోరా స్టడీస్' (ఎఫ్ఐఐడీఎస్) అనే భారత సంతతి పాలసీ గ్రూప్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ఈ కొత్త నిబంధనను జులై 16-17 తేదీల్లో ఖరారు చేసిందని, సెప్టెంబర్ మధ్య నుంచి ఇది అమల్లోకి రానుందని ఎఫ్ఐఐడీఎస్ తెలిపింది. దశాబ్దాలుగా అమల్లో ఉన్న "డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్" (చదువు పూర్తయ్యే వరకు దేశంలో ఉండేందుకు అనుమతించే విధానం) విధానానికి ఈ కొత్త రూల్ స్వస్తి పలుకుతోంది. దీని ప్రకారం, విద్యార్థులు గరిష్ఠంగా నాలుగేళ్లు మాత్రమే అమెరికాలో ఉండగలరు. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ), ఎస్‌టీఈఎం ఓపీటీ సమయాన్ని కూడా ఈ నాలుగేళ్ల పరిమితిలోనే లెక్కిస్తారు. అంతేకాకుండా చదువు పూర్తయిన తర్వాత దేశంలో ఉండేందుకు ఇచ్చే గ్రేస్ పీరియడ్‌ను 60 రోజుల నుంచి 30 రోజులకు తగ్గించారు. గడువు పొడిగింపు కోసం విద్యార్థులు తప్పనిసరిగా యూఎస్‌సీఐఎస్ వద్ద ఫారం ×-539 ద్వారా



దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.
ఈ నిర్ణయంపై ఎఫ్ఐఐడీఎస్ చీఫ్ ఆఫ్ పాలసీ అండ్ స్ట్రాటజీ, ఖండేరావు కండ్ తీవ్రంగా స్పందించారు. "ఇది అమెరికా తన పోటీతత్వానికి తనే పెట్టుకున్న గాయం వంటిది. ఆధునిక డిగ్రీలు పూర్తవడానికి పట్టే సమయానికి, ఈ నాలుగేళ్ల నిబంధనకు పొంతన లేదు. బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేయడానికి సగటున 52 నెలలు, పీహెచ్‌డీకి 5.7 ఏళ్లు పడుతుంది. మరోవైపు, యూఎస్‌సీఐఎస్ వద్ద ఇప్పటికే 1.1 కోట్లకు పైగా కేసులు పేరుకుపోయి, ప్రాసెసింగ్ సమయం ఏడాది పడుతోంది. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు చదువులు, పరిశోధనలు మధ్యలోనే వదిలేయాల్సి వస్తుంది. దీనివల్ల పరిశోధనశాలలు కీలక నిపుణులను కోల్పోతాయి. అమెరికా తన ఆవిష్కరణల సామర్థ్యాన్ని ఇతర పోటీ దేశాలకు అప్పగించినట్లే అవుతుంది" అని ఆయన హెచ్చరించారు.
పీహెచ్‌డీ, వైద్య శిక్షణ వంటి అనేక పరిశోధనాత్మక ప్రోగ్రామ్‌లు సాధారణంగా నాలుగేళ్లకు మించి కొనసాగుతాయని ఎఫ్ఐఐడీఎస్ పేర్కొంది. జే-1 వీసాపై వచ్చే పరిశోధకులు, వైద్యులు తమ ప్రోగ్రామ్‌లను పూర్తి చేయడానికి 5 నుంచి 7 ఏళ్ల సమయం అవసరమని వివరించింది. వీసా పొడిగింపుపై అనిశ్చితి నెలకొనడం వల్ల పరిశోధనలకు ఆటంకం కలగడమే కాకుండా, గ్రాడ్యుయేషన్‌లు ఆలస్యమవుతాయని, అంతర్జాతీయ నిపుణులపై ఆధారపడిన ఫ్యాకల్టీ నియామకాలు కూడా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేసింది.
ఈ నేపథ్యంలో, ఈ నిబంధన అమలును తక్షణమే నిలిపివేయాలని ఎఫ్ఐఐడీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. ఎఫ్-1, జే-1 వీసాదారులకు తిరిగి 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' విధానాన్ని పునరుద్ధరించాలని కాంగ్రెస్‌కు విజ్ఞప్తి చేసింది. 48 నెలల కంటే ఎక్కువ సమయం పట్టే గ్రాడ్యుయేట్, ఎస్‌టీఈఎం ప్రోగ్రామ్‌లకు చట్టపరమైన మినహాయింపులు ఇవ్వాలని సూచించింది. మంచి అకడమిక్ రికార్డు ఉన్న విద్యార్థులకు ఆటోమేటిక్ పొడిగింపులు ఇవ్వడం, ఓపీటీ సమయాన్ని నాలుగేళ్ల పరిమితి నుంచి మినహాయించడం, గ్రేస్ పీరియడ్‌ను తిరిగి 60 రోజులకు పునరుద్ధరించడం వంటి పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. 2025 శరదృతువులో కొత్త అంతర్జాతీయ విద్యార్థుల నమోదు 17% పడిపోయిందని, దీనివల్ల 1.1 బిలియన్ డాలర్ల ఆదాయ నష్టం, దాదాపు 23,000 ఉద్యోగాల కోత ఏర్పడిందని ఎఫ్ఐఐడీఎస్ గుర్తుచేసింది.

# కష్టపడితే పేదరికాన్ని జయించవచ్చు

## తన జీవితమే అందుకు ఉదాహరణ -మంత్రి నారాయణ వెల్లడి

**నెల్లూరు,జూలై 20 (ప్రజావినికిడి):**
చదువుతో పేదరికాన్ని జయించవచ్చని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. తాను ట్యూషన్స్ ప్రారంభించి కష్టపడి ఈ స్థాయికి వచ్చానని పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు జిల్లాలో షైనింగ్ స్టార్ అవార్డ్స్ - 2026లో మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పాల్గొన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అవార్డులు, మెడల్స్, నగదు, బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివితేనే లక్ష్యాన్ని చేరుకోగలరని సూచించారు.



యువనేత నారా లోకేశ్ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని ఉద్ఘాటించారు. విద్యార్థులు ఈ మార్పులను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.తన కష్టంతోనే ఈ స్థాయికి వచ్చానని మంత్రి నారాయణ ప్రస్తావించారు. తాను పదోతరగతి ఫెయిల్ అయ్యానని, ఆ తర్వాత గ్రేస్ మార్కులతో పాస్ అయ్యానని వెల్లడించారు. పదోతరగతి ఫెయిల్ తనలో పట్టుదల పెంచిందని చెప్పుకొచ్చారు. డిగ్రీ మూడేళ్లల్లో యూనివర్శిటీ టాపర్‌గా నిలిచానని తెలిపారు. స్టాటిస్టిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించానని వెల్లడించారు. వీఆర్సీలో పార్టు టైం లెక్చరర్‌గా రూ.40ల జీతానికి పనిచేశానని వివరించారు. మూడు నెలలకు గానూ రూ.120ల జీతం ఇస్తే తాను తీసుకోలేదని వెల్లడించారు. ప్రభుత్వ అధ్యాపకుడిగా అవకాశం ఇచ్చినా తాను రాజీనామా చేశానని ప్రస్తావించారు.

----------

# అంబటి ఆరోపణలు అవాస్తవం

## ఆధారం చూపాలని ఎమ్మెల్యే మాధవి సవాల్

**గుంటూరు,జూలై 20 (ప్రజావినికిడి):**
మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపాలని తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి డిమాండ్ చేశారు. ఆధారాలు చూపకపోతే ఆయనపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. సోమవారం గుంటూరు జిల్లాలో మాధవి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె



మీడియాతో మాట్లాడారు. గుంటూరులో మహిళపై జరిగిన ఘటనను రాజకీయ లబ్ది కోసం వాడుకోవడం దుర్మార్గమని మాధవి పేర్కొన్నారు. ఆధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. అంబటి రాంబాబు విడుదల చేసిన వీడియో పూర్తిగా కల్పిత కథనమని చెప్పుకొచ్చారు. ఈ ఘటనపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని పోలీసులను ఆదేశించామని అన్నారు. మహిళల భద్రత విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి రాజీ ఉండబోదని గల్లా మాధవి స్పష్టం చేశారు.

# హంద్రీనీవాపై వైసిపి నేతల రాజకీయం

## కాలువలపై మొసలి కన్నీరు కార్చొద్దు -మాజీమంత్రి పరిటాల సునీత హెచ్చరిక

**శ్రీ సత్యసాయి జూలై 20 (ప్రజావినికిడి):** సూపర్ ఎల్‌నినో కాలంలో కూడా చాలా చోట్ల నీటి సమస్యలు ఉన్నా.. చెరువులలో నిండుగా నీరు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిది అని మాజీమంత్రి పరిటాల సునీత అన్నారు. గత ప్రభుత్వంలో గంప మట్టి కూడా ఎత్తివేయని వైసీపీ నాయకులు.. హంద్రీనీవా గురించి మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. హంద్రీనీవా ప్రాజెక్టు పొడవునా ఉన్న చెరువులను ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎంఎస్ రాజు, ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిశీలించారు. హంద్రీనీవా ప్రాజెక్టు పరిరక్షణ పేరుతో ఆదివారం ఆ కాలువను వైసీపీ నేతల బృందం పరిశీలించిన విషయం తెలిసిందే. హంద్రీనీవా కాలువల పరిశీలన పేరుతో వైసీపీ నేతల బృందం పర్యటనపై టీడీపీ నేతలు మండిపడు తున్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. హంద్రీనీవా లైనింగ్ పనులలో ఎక్కడ నాసిరకం పనులు జరిగాయని, ఏ కాంట్రాక్టర్ చేశాడో చెప్పండని నిలదీశారు. నాసిరకం పనులు చూపితే అదే కాంట్రాక్టర్‌తో పనులను సరిచేయిస్తాం. క్షేత్రస్థాయిలో వైసీపీ నాయకులు నీటితో నిండిన చెరువులను చూసి ఆత్మవిమర్శ చేసుకోండని అంటూ ఎమ్మెల్యే హితవు పలికారు. వైసీపీలో రాజకీయ అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి లాంటి నేతలు.. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రశంసిస్తున్నారని తెలిపారు. వైసీపీ.. పార్టీ మనుగడ కోసం పొరుగు జిల్లాల నుంచి నేతలను పిలిపించుకొని కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు.

------------

# నా పని స్టేడియం లోపలే ఉంది

- వారి పని బయట చేస్తున్నారు
- తన రిటైర్మెంట్ పై రోహిత్ శర్మ

ఇంగ్లాండ్‌తో జరిగే మూడో వన్డే తర్వాత భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించనున్నారని గత కొన్ని రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. బీసీసీఐ అతడికి ముందే చెప్పిందని, దాంతో హిట్ మ్యాన్ వన్డే వరల్డ్ కప్ 2027 ప్రాబబుల్స్ లో కూడా ఉండడని చర్చ జరిగింది. కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్టర్ అజిత్ అగార్కర్ సైతం రోహిత్ శర్మతో మాట్లాడటం పూర్తయిందని.. రిటైర్మెంట్ ప్రకటించడమా.. లేక వన్డే వరల్డ్ కప్ రేసులో లేదని తేలిపోవడమో జరగుతుందని అంతా అనుకున్నారు. తన కెరీర్ మొదలుపెట్టినప్పటి నుంచి రిటైర్మెంట్ వార్తలు వింటూనే ఉన్నానని, వారిని మనం అడ్డుకోలేం అని.. స్టేడియం బయట కొందరికి చాలా మజాగా ఉంటుందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజీత్ సైకియా ఈ వార్తలను ఇదివరకే ఖండించారు. 2027 వన్డే ప్రపంచకప్ జట్టులో రోహిత్ భాగం అవుతారా లేదా అనే విషయంపై ఆయన క్లారిటీ ఇవ్వలేదు. తాను రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు వచ్చిన వార్తలపై రోహిత్ శర్మ తొలిసారి స్పందించారు. లార్డ్స్ మైదానంలో జరిగిన మూడో, చివరి వన్డే ముగిసిన తర్వాత రోహిత్ తనపై వచ్చిన వదంతులపై తనదైన శైలిలో స్పందించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో రోహిత్ శర్మ సెంచరీ (138 పరుగుల చారిత్రాత్మక ఇన్నింగ్స్) సాధించాడు. లార్డ్స్ మైదానంలో వన్డే సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. భారత ఓపెనర్ రోహిత్ 110 బంతుల్లో 5 సిక్సర్లు, 17 ఫోర్లు బాది స్కోరు బోర్డును నడిపించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి 147 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి గట్టి పునాది వేశాడు. ఆ తర్వాత ఛేజింగ్ మాస్టర్ విరాట్ కోహ్లీతో కలిసి కూడా శతక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు రోహిత్. అయితే భారత్ ఈ మ్యాచ్‌లో చివరివరకూ పోరాడి ఓడిపోయింది. రోహిత్ శర్మ మాట్లాడుతూ 'మేం బర్మింగ్‌హామ్‌లో విజయంతో మంచి ప్రారంభాన్ని అందుకున్నాం. కానీ రెండో వన్డే జరిగిన కార్డిఫ్‌లో ఓడిపోయాం. ఈ రోజు బ్యాటింగ్‌లో మంచి ఆరంభం లభించడంతో విజయంపై ఆశలు పెట్టుకున్నాం. చివరివరకూ




పోరాడి మళ్లీ ఓడిపోయామని' అన్నాడు. నాకు తెలిసిన పని బాగా బ్యాటింగ్ చేయడం. భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం. నేను అరంగేట్రం చేసినప్పటి నుండి ఇలాంటి వార్తలు వస్తూనే ఉన్నాయి. భారత్‌కు ఆడుతున్నంత కాలం ఇలాంటి మాటలు వింటూనే వచ్చాను. ఇవేవీ నాకు ముఖ్యం కాదు. మైదానంలో బరిలోకి దిగి పరుగులు చేస్తున్నానా లేదా అనేది మాత్రమే నాకు ముఖ్యం. నేను నా అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి ప్రతీసారి ప్రయత్నిస్తాను. జట్టు విజయంలో నా వంతు పాత్ర పోషించడానికి ప్రయత్నిస్తాను. ప్రస్తుతం దానిపైనే ఫోకస్ చేశాను. కొందరు మైదానం బయట నా గురించి ఏవో ప్రచారం చేస్తుంటారు. వాటిని అలాగే జరగనివ్వండి, ఇవి లేకపోతే జీవితంలో మజానే ఉండదు. నా పని స్టేడియం లోపలే ఉంది.

వారి పని బయట చేస్తున్నారని' రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశాడు. సిరీస్ డిసైడ్ చేసే చివరి వన్డేలో మంచి ఆరంభం లభించినప్పటికీ ఓడిపోవడంతో నిరాశ చెందాను. మేం కొన్ని రన్స్ తక్కువగా చేశాం. బౌలింగ్ విషయానికి వస్తే, ఎక్కువ వన్డే క్రికెట్ ఆడని ఆటగాళ్లు చాలా మంది ఉన్నారని అందరూ అర్థం చేసుకోవాలి. వారికి సెటిల్ కావడానికి కొంత సమయం ఇవ్వాలి. ఇంగ్లాండ్‌లో ఆడటం తనకు చాలా ఇష్టమని, అయితే లార్డ్స్ వన్డే ఇన్నింగ్స్‌ను బాగా ఎంజాయ్ చేశానని, కానీ మ్యాచ్ రిజల్ట్ నిరాశకు గురిచేసిందని అన్నారు.

# బౌలర్ల ప్రవర్తనపై కెప్టెన్ గిల్ అసంతృప్తి

ఇంగ్లాండ్‌తో జరిగిన త్రీ-మ్యాచుల వన్డే సిరీస్ లో 1-2 తేడాతో ఓటమిపాలైన తర్వాత ఇండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తమ టీమ్ బౌలర్ల ఫిట్‌నెస్ లెవెల్స్ పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆదివారం లార్డ్స్ వేదికగా జరిగిన క్రూషియల్ థర్డ్ వన్డేలో ఇండియా 27 రన్స్ తేడాతో ఓడిపోయి సిరీస్ ను చేజార్చుకుంది. ప్రతీ రెండు, మూడు మ్యాచ్ ల తర్వాత బౌలర్లు ఇంజ్యూరీ బ్రేక్‌డౌన్ కావడంపై గిల్ ప్రశ్నించాడు. నెక్స్ట్ ఇయర్ సౌతాఫ్రికాలో జరగబోయే మోస్ట్ ఇంపార్టెంట్ వన్డే వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నమెంట్ కు ముందు ప్లేయర్లు తమ ఫిట్‌నెస్ ను సీరియస్ గా తీసుకుంటున్నారా లేదా అని సందేహం వ్యక్తం చేశాడు. సిరీస్ స్టార్ట్ అవ్వడానికి ముందే స్టార్ పేస్ ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, నితీష్ రెడ్డి గాయాల వల్ల కంప్లీట్ గా దూరమయ్యారని గుర్తుచేశాడు. గాయాల సమస్య ఇక్కడితో ఆగలేదు. యంగ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హర్షిత్ రాణా టీ20 సిరీస్ లో హ్యామ్‌స్ట్రింగ్ టియర్ కి గురై వన్డే సిరీస్ నుంచి తప్పుకున్నాడు. సెకండ్ వన్డే లో వాషింగ్టన్ సుందర్ హ్యామ్‌స్ట్రింగ్ ప్రాబ్లెమ్ తో బాధపడగా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంపాక్ట్ ఇంజ్యూరీకి గురై డిసైడర్ థర్డ్ మ్యాచ్ కు దూరమయ్యాడు. "ఇవి ఖచ్చితంగా ఆలోచించాల్సిన బిగ్ ఇష్యూస్" అని గిల్ ఓపెన్ గా ఒప్పుకున్నాడు. "మేము అనౌన్స్ చేసిన ఫస్ట్ స్క్వాడ్ లో నుంచి దాదాపు ఫైవ్ మెంబర్స్ ఈ లాస్ట్ మ్యాచ్ లో ఆడలేదు. ఒక ప్లేయర్ గాయపడితే డిఫరెంట్ కాంబినేషన్ ట్రై చేయొచ్చు, కానీ ప్రతీ మ్యాచ్ తర్వాత ఒక ప్లేయర్ మిస్ అవుతుంటే మేము కీ ట్రిక్స్ ను మిస్ అవుతున్నట్లే" అని కెప్టెన్ క్లియర్ గా చెప్పాడు.వచ్చే ఏడు సౌతాఫ్రికాలో జరిగే వన్డే వరల్డ్ కప్ లో ఇండియా ఫైనల్ వరకు వెళ్తే వరుసగా 11 మ్యాచ్ లు ఆడాల్సి ఉంటుంది. ఒక చిన్న సిరీస్ లోనే టూ లేదా త్రీ మ్యాచ్ లు కంప్లీట్ చేయలేకపోతున్న ప్లేయర్లు, అక్కడ 11 మ్యాచ్ లు ఎలా ఆడతారని గిల్ ఆందోళన చెందాడు. "వరల్డ్ కప్ దృష్టిలో ఉంచుకుంటే మేము కంటిన్యూస్ గా 11 మ్యాచ్ లు ఆడాలి. కానీ



ఇక్కడ మన ప్లేయర్లు కనీసం 2-3 మ్యాచ్ ల సిరీస్ ను కూడా ప్రాపర్ గా ఫినిష్ చేయలేకపోతున్నారు. ప్లేయర్లు కంటిన్యూస్ గా మ్యాచ్ లు ఆడలేకపోవడం చాలా పెద్ద మైనస్" అని గిల్ వ్యాఖ్యానించాడు. ఎవరి పేరు ఎత్తనప్పటికీ, మ్యాచ్ జరగబోయే రోజు ఉదయాన్నే కొందరు ప్లేయర్లు అన్‌ఫిట్ అని రిపోర్ట్ చేయడంపై గిల్ తీవ్రంగా కలవరపడ్డాడు. "ప్లేయర్లు ఒకట్రెండు మ్యాచ్ లు ఆడతారు. మ్యాచ్ ఉన్న రోజు మార్నింగ్ వచ్చి నిగిల్ ఉందంటే, మేము కంప్లీట్ డిఫరెంట్ కాంబినేషన్ తో వెళ్లాల్సి వస్తుంది. ఒక ప్లేయర్ 80 పర్సెంట్ మాత్రమే ఫిట్ గా ఉన్నప్పుడు, ఫైవ్ బౌలర్ల ఆప్షన్ తో వెళ్లడం చాలా రిస్క్ విత్ డిఫికల్ట్. ఒక గ్రూప్ గా మన టీమ్ ఫిట్‌నెస్ లెవెల్స్ ను ఖచ్చితంగా ఇంకా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని నేను బలంగా నమ్ముతున్నా" అని కెప్టెన్ స్పష్టం చేశాడు.

# బుమ్రా జట్టుకు దూరమవ్వడం లోటే.!?

లార్డ్స్ స్టేడియం వేదికగా ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన మూడో వన్డేలో భారత జట్టు బౌలింగ్ పూర్తిగా విఫలమైంది. మోకాలి గాయం కారణంగా సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా జట్టుకు దూరమవ్వగా.. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగాడు. ప్రసిద్ధ్ కృష్ణ ఆరంభంలో వరుసగా రెండు మెయిడన్ ఓవర్లు, 20 డాట్ బాల్స్‌తో అద్భుతంగా బౌలింగ్ చేసినప్పటికీ.. అతనికి మరో ఎండ్ నుంచి పెద్దగా సహకారం లభించలేదు. ఇంగ్లాండ్ ఓపెనర్లు జాకబ్ బెథెల్, బెన్ డకెట్ మొదట జాగ్రత్తగా బ్యాటింగ్ చేసి.. ఆ తర్వాత భారత బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. ఈ జోడి తొలి వికెట్‌కు 192 పరుగుల భాగస్వామ్యంతో కొన్ని ముఖ్యమైన రికార్డులను నెలకొల్పింది. ఓ వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లో భారత్‌పై ఇంగ్లాండ్ జట్టుకు ఇదే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం కాగా.. ఈ స్టేడియంలో జరిగిన వన్డే మ్యాచ్‌లో కూడా ఇదే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం కావడం గమనార్హం. బెన్ డకెట్ 135 బంతుల్లో 141 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా.. జాకబ్ బెథెల్ 91 పరుగులు చేశాడు.టీమిండియా బౌలర్లు చెత్తగా బౌలింగ్ చేసి భారీగా పరుగులు సమర్పించుకున్నారు. భారత జట్టు 16 వైడ్లు, 9 లెగ్ బైలు, ఒక నో-బాల్‌తో సహా మొత్తం 26 అదనపు పరుగులు ఇచ్చింది. యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ తొలి ఓవర్లోనే 11 పరుగులు ఇచ్చాడు. కామెంటరీలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాసర్




హుస్సేన్, "ఇదే భారత బౌలింగ్ సారం" అని అన్నారు. టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రి కూడా భారత బౌలింగ్‌ను చాలా సాధారణంగా ఉందని అభివర్ణించారు. ఇంగ్లాండ్ 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. ఇది లార్డ్స్‌లో అత్యధిక వన్డే స్కోరు. జో రూట్ కూడా భారత్ కష్టాలను మరింత పెంచాడు. కేవలం 48 బంతుల్లోనే అజేయంగా 74 పరుగులు చేశాడు. వన్డేలలో ఇది జో రూట్‌కు వరుసగా ఆరో యాభైకి పైగా స్కోరు. ఈ సిరీస్ మొత్తంలో భారత బౌలర్లు జో రూట్‌ను ఔట్ చేయలేకపోయారు. జో రూట్ 3 ఇన్నింగ్స్‌లలో 249 పరుగులు చేశాడు. లార్డ్స్‌లో ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీసినప్పటికీ.. 69 పరుగులు కూడా ఇచ్చేశాడు. గుర్నూర్ బ్రార్ (97 పరుగులు), ప్రిన్స్ యాదవ్ (79 పరుగులు), అర్ష్‌దీప్ సింగ్ (72 పరుగులు) బాగా పరుగులు ఇచ్చారు. ఇంగ్లాండ్ పవర్‌ప్లేలో 58 పరుగులు చేసినప్పటికీ.. అసలు నష్టం మధ్య ఓవర్లలో జరిగింది. అక్కడ వారు 203 పరుగులు జోడించారు. భారత్ చివరి 10 ఓవర్లలో 126 పరుగులు ఇవ్వగా.. అందులో 62 పరుగులు చివరి మూడు ఓవర్లలోనే వచ్చాయి. జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం భారత బౌలింగ్ యూనిట్‌ను పెద్ద దెబ్బతీసింది. కానీ కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టడంపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటి నుంచి భారత్ 15 వన్డేలు ఆడగా.. వాటిలో కుల్దీప్ కేవలం ఎనిమిదింటిలో మాత్రమే ఆడాడు. వాషింగ్టన్ సుందర్ గాయం తర్వాత, మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడం అతని అతిపెద్ద బలం కాబట్టి, కుల్దీప్‌కు అవకాశం లభిస్తుందని ఆశించారు. అయినప్పటికీ జట్టు యాజమాన్యం అతడిని తుది జట్టులోకి తీసుకోలేదు. లార్డ్స్‌లో ఈ ఓటమి కేవలం ఒక మ్యాచ్‌లో ఓడిపోవడం మాత్రమే కాదు.. 2027 వన్డే ప్రపంచ కప్‌ను గెలవాలంటే కేవలం జస్ప్రీత్ బుమ్రాపై ఆధారపడటం సరిపోదని కూడా ఇది స్పష్టం చేసింది. జట్టు మధ్య ఓవర్ల బౌలింగ్, సహనం, సరైన జట్టు కూర్పుపై త్వరగా దృష్టి సారించాల్సి ఉంటుంది.

# ఆ ఇద్దరికీ రెండు నెలల బ్రేక్!?

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ముగించింది. ఆదివారం ఐకానిక్ లార్డ్స్ మైదానం వేదికగా జరిగిన మూడో వన్డేలో 27 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. రోహిత్ శర్మ(110 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్స్‌లతో 138) సెంచరీతో చెలరేగినా.. విరాట్ కోహ్లీ(74), శుభ్‌మన్ గిల్(77) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. దాంతో ఈ మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లండ్ 2-1తో కైవసం చేసుకుంది. దాంతో 7 ఏళ్ల తర్వాత భారత్‌పై ఇంగ్లండ్ వన్డే సిరీస్ గెలిచింది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ముగియడంతో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మరో 2 నెలల పాటు ఆటకు దూరంగా ఉండనున్నారు. టీమిండియా తమ తదుపరి వన్డే సిరీస్‌ను సొంతగడ్డపై వెస్టిండీస్‌తో ఆడనుంది. సెప్టెంబర్ 27న వెస్టిండీస్‌తో ఈ మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ సెప్టెంబర్ 27న తిరువనంతపురంలో, రెండో మ్యాచ్ సెప్టెంబర్ 30 గౌహతి వేదికగా.. మూడో వన్డే అక్టోబర్ 3 న్యూ ఛడీగఢ్‌లో జరగనుంది. ఈ రెండు నెలల బ్రేక్ సమయంలో టీమిండియా.. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్, శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత వెస్టిండీస్‌తో సొంతగడ్డపై మూడు వన్డేల సిరీస్, ఐదు టీ20ల సిరీస్ జరగనున్నాయి. అక్టోబర్ చివర్లో ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టీ20ల సిరీస్ కోసం టీమిండియా.. న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది. న్యూజిలాండ్ పర్యటన తర్వాత భారత్ ఎక్కువ వన్డే సిరీస్‌లు ఆడనుంది. 2027 వన్డే ప్రపంచకప్ వరకు ఇది కొనసాగనుంది. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్‌లకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీలు.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 2027 వన్డే ప్రపంచకప్ ఆడటమే లక్ష్యంగా ఈ ఇద్దరూ కొనసాగుతున్నారు. కోహ్లీ నిలకడగా రాణిస్తుండగా.. రోహిత్ శర్మ కూడా తన బ్యాట్‌తో విమర్శలకు చెక్ పెట్టాడు. వన్డే ప్రపంచకప్ ఆడే సత్తా తనలో ఇంకా ఉందని స్పష్టం చేశాడు. ఈ ఖాళీ సమయంలో రిథమ్ కోల్పోకుండా కోహ్లీ, రోహిత్‌లు ప్రాక్టీస్ చేయనున్నారు.









# ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికిన మెస్సీ

**హైదరాబాద్ :** అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ అంతర్జాతీయ కెరీర్‌కు తెరపడింది. ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్‌లో స్పెయిన్ చేతిలో అర్జెంటీనా ఓటమితో మెస్సీ జాతీయ జట్టుకు వీడ్కోలు పలికాడు. చివరి మ్యాచ్‌లో ట్రోఫీతో ముగించాలని ఆశించినా అది నెరవేరకపోవడంతో భావోద్వేగానికి గురయ్యాడు. 2016లో రిటైర్మెంట్ ప్రకటించినా, అభిమానుల విజ్ఞప్తితో తిరిగి వచ్చి 2021, 2024 కోపా అమెరికా టైటిళ్లు, 2022 ప్రపంచకప్‌ను అర్జెంటీనాకు అందించాడు. అనేక చారిత్రక విజయాలతో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో చిరస్మరణీయ వారసత్వాన్ని విడిచిపెట్టి తన ప్రస్థానాన్ని ముగించాడు.

# మీ సినిమాలో నటించడానికి నేను రెడీ..

## రాజమౌళికి పీవీ సింధు ఫన్నీ రిక్వెస్ట్

భారత బ్యాడ్మింటన్ స్టార్, ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు మరోసారి అంతర్జాతీయ వేదికపై త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేయడం తెలిసిందే. ప్రతిష్ఠాత్మక జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నమెంట్‌లో విజేతగా నిలిచి చారిత్రక ఘనతను అందుకుంది. నిన్న జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో ఆమె జపాన్‌కు చెందిన అగ్రశ్రేణి క్రీడాకారిణి అకనే యమగూచిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది.
హోరాహోరీగా సాగిన ఈ పోరులో సింధు 21-17, 21-17 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో జపాన్ ఓపెన్ గెలిచిన మొట్టమొదటి భారతీయ షట్లర్‌గా ఆమె సరికొత్త చరిత్ర సృష్టించింది. అయితే, ఈ చారిత్రక విజయం తర్వాత ఆమె సోషల్ మీడియాలో చేసిన ఒక వ్యాఖ్య క్రీడా, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.సింధు అద్భుత విజయంపై స్పందించిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఆమెను ప్రశంసలతో ముంచెత్తారు. “ఇది నిజమైన ఛాంపియన్ కంబ్యాక్. నీ అద్భుత విజయానికి శుభాకాంక్షలు సింధు. దేశం మొత్తం నిన్ను చూసి గర్విస్తోంది“ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రాజమౌళి ప్రశంసలకు సింధు అంతే ఆసక్తికరంగా, చమత్కారంగా స్పందించింది.
రాజమౌళికి ధన్యవాదాలు తెలిపిన సింధు, ఆయన దర్శకత్వంలో రాబోతున్న ‘వారణాసి’ చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఆమె రాజమౌళికి ఒక సరదా ఆఫర్ ఇచ్చింది. “భవిష్యత్తులో మీ కథల్లో ఎప్పుడైనా ఒక బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పాత్ర అవసరమైతే, ఓ ‘కొత్త నటి‘గా మారడానికి నేను సంతోషంగా సిద్ధంగా ఉన్నాను“ అంటూ ట్వీట్ చేసింది. ఈ ఊహించని ఆఫర్‌తో సింధు అందరి దృష్టిని ఆకర్షించింది.
ప్రస్తుతం రాజమౌళి, సింధు మధ్య జరిగిన ఈ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తే బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు ఖాయమని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. క్రీడా మైదానంలో ఛాంపియన్‌గా నిలవడమే కాకుండా తన చమత్కారంతో అందరినీ ఆకట్టుకుంటున్న సింధుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.



# ఐశ్వర్య రాజేష్ డేరింగ్ డెసిషన్!

ఐశ్వర్య రాజేష్ కెరీర్‌లో మరో ఆసక్తికర మలుపు తిరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు నటిగా తన సహజ అభినయం, ఎమోషన్స్ కు ప్రాధాన్యమున్న పాత్రలు, స్ట్రాంగ్ క్యారెక్టరైజేషన్ ఉన్న క్యారెక్టర్లతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఇప్పుడు పూర్తిగా భిన్నంగా కనిపించేందుకు రెడీ అవుతున్నట్టు సినీ వర్గాల్లో డిస్కషన్ జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఐశ్వర్య ఓ స్టార్ హీరో సినిమాలో కథను మలుపుతిప్పే నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ లో నటించనున్నారనే ప్రచారం ఆసక్తిని పెంచుతోంది. సాధారణంగా కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలకే ఎక్కువ ప్రాధాన్యం దక్కుతుంటుంది. అయితే ఇటీవలి కాలంలో చాలా మంది నటీమణులు స్క్రీన్ టైమ్ కంటే పాత్రకు ఉన్న బలం, కథపై దాని ప్రభావాన్ని ఎక్కువగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఐశ్వర్య రాజేశ్ కూడా అదే దారిని ఎంచుకుంటున్నారని ఇండస్ట్రీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. హీరోతో జోడీగా కనిపించడం కంటే, కథను ముందుకు నడిపించే కీలక పాత్రలో కనిపించడం ద్వారా నటిగా మరో మెట్టు ఎక్కాలనే ప్రయత్నంగా దీనిని చూస్తున్నారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి ఐశ్వర్య రాజేష్ గ్లామర్ కంటే యాక్టింగ్ కు ప్రాధాన్యం ఇచ్చే సినిమాలనే ఎక్కువగా ఎంపిక చేసుకున్నారు. విభిన్న ఎమోషన్స్ కలిగిన పాత్రలు, సామాజిక అంశాలతో కూడిన కథలతో ఆమె ఇప్పటికే తనదైన ముద్ర వేశారు. ఇప్పుడదే ప్రయాణాన్ని మరో కోణంలో విస్తరిస్తూ, పూర్తిగా నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్లను స్వీకరిస్తే అది ఆమె ఫిల్మోగ్రఫీలో స్పెషల్ చాప్టర్ గా నిలిచే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆడియన్స్ కూడా సంప్రదాయ విలన్ పాత్రల కంటే, పరిస్థితుల ప్రభావంతో రూపుదిద్దుకునే పాత్రలను ఎక్కువగా ఆదరిస్తున్నారు. అలాంటి పాత్రల్లో నటికి ఎమోషన్స్ తో పాటూ మానసిక సంఘర్షణను కూడా సమతూకంగా ఆవిష్కరించే అవకాశముంటుంది. అలాంటి పాత్రలను సమర్థంగా పోషిస్తే నటిగా ఆమె సామర్థ్యానికి మరో కొత్త కోణం జోడించబడుతుంది. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాల్లో ఇలాంటి పాత్రలు కేవలం అలంకారంగా ఉండకుండా కథలో కీలక మలుపులకు కారణమయ్యేలా రూపుదిద్దుకుంటున్నాయి. అందువల్ల ఐశ్వర్య రాజేశ్ పోషించనున్న పాత్ర కూడా కథ దిశను మార్చే స్థాయిలో ఉండే అవకాశాలపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కమర్షియల్ సినిమా అయినా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా అయినా పాత్రలో వైవిధ్యమే తనకు ముఖ్యమనే సంకేతాన్ని ఐశ్వర్యా మరోసారి ఇవ్వబోతున్నారని ఇండస్ట్రీలో డిస్కషన్ సాగుతోంది.

# బిగ్‌బాస్ అభిమానులకు శుభవార్త.. సెప్టెంబరులో కొత్త సీజన్

బిగ్‌బాస్ అభిమానులకు జియోస్టార్ శుభవార్త చెప్పింది. హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ భాషల్లో బిగ్‌బాస్ కొత్త సీజన్లు సెప్టెంబరులో ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని జియోస్టార్ అధికారికంగా ప్రకటించింది.హిందీ బిగ్‌బాస్‌కు సల్మాన్ ఖాన్, తెలుగులో నాగార్జున, తమిళంలో విజయ్ సేతుపతి, కన్నడలో కిచ్చా సుదీప్, మలయాళంలో మోహన్‌లాల్, బెంగాలీకి సౌరవ్ గంగూలీ వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు.ఈ సందర్భంగా బిగ్‌బాస్ ప్రయాణం, ప్రేక్షకాదరణ, సాంస్కృతిక ప్రభావం, బ్రాండ్‌లకు ఈ షో అందించిన అవకాశాలపై ‘ఇండియాస్ బిగ్ రియాలిటీ’ పేరుతో జియోస్టార్ ప్రత్యేక కాఫీ టేబుల్ బుక్‌ను కూడా విడుదల చేసింది.గత రెండు దశాబ్దాలుగా బిగ్‌బాస్ ప్రతి సీజన్‌తో మరింత ప్రజాదరణ పొందుతోందని జియోస్టార్ ప్రతినిధులు తెలిపారు. ఈసారి ఒకేసారి ఆరు భాషల్లో కొత్త సీజన్లు ప్రారంభం కావడం షో చరిత్రలోనే అతిపెద్ద వేడుకగా నిలవనుందని పేర్కొన్నారు.




# గాడ్ ఆఫ్ వార్ లో క్రేజీ బ్యూటీ కియారా ?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న తొలి పాన్ ఇండియా సినిమాపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో? చెప్పాల్సిన పనిలేదు. -డ్రాగన్- విజయం సాధిస్తే తారక్ పాన్ ఇండియా ఇమేజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో ఆ ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని గురూజీ గాడ్ ఆఫ్ వార్ చిత్రాన్ని తెరకెక్కించాల్సి ఉంటుంది. అందుకు అన్ని రకాలుగా గురూజీ సిద్దంగానే ఉంటారు. ఇప్పటికే సినిమా కాన్సెప్ట్ లీక్ అయింది. కార్తీకేయ స్వామి నేపథ్యంలో సాగే చిత్రమిది. ఆ పాత్రకు సంబంధించి తారక్ ప్రిపరేషన్స్ కూడా మొదలు పెట్టేసాడు. చాశ్రీంశీ =ఘుఽ - చందమామ సెకెండ్ ఇన్నింగ్స్ ఊపెక్కడ? అయితే ఈ సినిమాలో హీరోయిన్ ? ఎవరు అన్నది ఇంతవరకూ ఎక్కడా చర్చకు రాలేదు. తారక్ ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉండటం..త్రివిక్రమ్ ఆదర్శ కుటుంబం సినిమాతో తల మునకలై ఉండటంతో? గాడ్ ఆఫ్ వార్ కు సంబంధించిన విషయాలు పెద్దగా చర్చకు రాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాణీ పేరు బలంగా వినిపిస్తోంది. ఇంత వరకూ కియారా- తారక్ కాంబినేషన్ ఏ సినిమా కోసం చేతులు కలిపింది లేదు. ఇదే తొలిసారి కావడంతో? ఆసక్తికరంగా మారింది. కియారాకు పాన్ ఇండియా ఇమేజ్ ఉంది. అమ్మడు హీరోయిన్ గా నటిస్తోన్న -టాక్సిక్- విజయం సాధిస్తే ఆ ఇమేజ్ రెట్టింపు అవుతుంది. ఇవన్నీ దృష్టి లో పెట్టుకునే గురూజీ కియారాకి టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు ప్రత్యేకత ఉంటుంది. గ్లామర్‌తో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను అద్భుతంగా తీర్చిదిద్దుతారు. కియారా అద్వాణీకి ఉన్న స్టార్ ఇమేజ్, ఎన్టీఆర్ స్థాయికి సరిగ్గా సరిపోతుందని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. తారక్ ఈ సినిమా కోసం లుక్ .. మేనరిజమ్స్‌లో మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది.! -గాడ్ ఆఫ్ వార్- అనేది పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ అవ్వడంతో? ఇందులో ఎన్టీఆర్ పాత్ర సీరియస్‌గా, పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలుస్తోంది. ఇలాంటి పాత్రకు కియారా వంటి నటి తోడైతే ఆ సినిమా స్థాయి మరో రేంజ్‌కు వెళ్తుంది. ప్రస్తుతం కియారా అద్వాణీ కూడా సౌత్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన కియారా ఎన్టీఆర్‌తో పనిచేయడం కెరీర్‌కు ఎంతో ప్లస్ అవుతుందని భావిస్తోంది. కియారా ఈ ప్రాజెక్టుకు అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇస్తే? అది టాలీవుడ్‌లో మరో క్రేజీ కాంబినేషన్ కావడం ఖాయం.

# కొరియన్ కనకరాజులో రాసా గుమ్మడి పాట విడుదల

’మాస్ మెచ్చే అన్ని అంశాలు ఉన్న సినిమా ’కొరియన్ కనకరాజు అన్నారు దర్శకుడు మేర్లపాక గాంధీ. ఆయన దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ హీరోగా నటించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. రితికా నాయక్ కథానాయిక. సత్య కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ఆగస్టు 7న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ఈ చిత్ర రెండో గీతాన్ని విడుదల చేశారు. ‘రాసా గుమ్మడి‘ అంటూ రాయలసీమ జాతర నేపథ్యంలో సాగే ఈ మాస్ పాటకు తమన్ స్వరాలు సమకూర్చారు. కాసర్ల శ్యామ్ సాహిత్యమందించారు. నల్గొండ గద్దర్ ఆలపించారు. ఈ పాటలో వరుణ్ - దక్ష నగార్కర్ వేసిన మాస్ స్టెప్పులు.. వాళ్లిద్దరి కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచాయి. వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. ‘ఈ పాట అందరికీ నచ్చిందనుకుంటున్నా. మా పెద్దనాన్న చిరంజీవిని దృష్టిలో పెట్టుకుని ఈ పాటకి డ్యాన్స్ చేశా‘ అన్నారు. ‘ఇందులో వరుణ్ యాక్షన్.. సత్యతో కలిసి చేసిన కామెడీ.. అన్నీ అలరిస్తాయని అన్నారు మేర్లపాక గాంధీ.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613